# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 13, నవంబర్ 2025 16 పేజీలు


## నాణ్యమైన ధాన్యంను కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

16లో...



## బయటపడుతున్న ఎన్ ఎల్ ఎం స్కీం

# అవినీతి



2లో..

- అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలకు నోటీసులు జారీ
- లబ్ధిదారుల ఖాతాలో జమైన డబ్బులు
- లబ్ధిదారులు, బ్యాంక్ అధికారులు కుమ్ముక్కుతో ఈ వ్యవహారం
- బినామీ పేర్లతో ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఎన్ఎల్ఎం స్కీం మంజూరు
- కోటి రూపాయల స్కీములో 50 లక్షల సబ్సిడీ షెడ్లు ,గొర్రెలు ఏమాత్రం కనిపించవు

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (ఎన్ ఎల్ ఎం) నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములలో భారీ అవినీతి జరిగింది. లబ్ధిదారులు, బ్యాంక్ అధికారులు పశు వైద్య అధికారులు కుమ్ముక్కై ఈ వ్యవహారాన్ని నడిపించినట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జగిత్యాల జిల్లాలో (ఎస్ ఎన్ ఎం) నేషనల్ లైవ్ స్టాక్ మిషన్లో 2021 నుండి2025 వరకు 157 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 33 మందికి ఈ (ఎన్ ఎల్ ఎం) కోటి రూపాయల స్కీంమంజూరు అయినాయి. కాగా లబ్ధిదారులు వారి ఏరియాలో ఉన్న బ్యాంకులను సంప్రదించి బ్యాంకు ఖాన్ కాన్సెంటివ్ ఒప్పంద పత్రము తీసుకోవలసి ఉంటుంది. అనంతరం ఈ కోటి రూపాయల స్కీములో లబ్ధిదారులు 10 లక్షలు వాటా దనం బ్యాంకులో జమ చేయాల్సి ఉంటుంది.

# పత్తాలేని పాసుపుస్తకాలు

2లో..

- నాలుగు నెలలుగా ఎదురు చూపులు
- తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- జిల్లాలో ఇబ్బందులు పడుతున్న రైతులు
- పాసుపుస్తకాల జారీలో జాప్యం



*కోనరావుపేటరూరల్,ప్రభా తవార్త:*

జిల్లాలోని వేలాది మంది రైతులు పట్టాదారు పాసుపుస్తకాల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగు నెలలుగా పట్టాదారు పాసు పుస్తకాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాసు పుస్తకాలు చెన్నైలో ముద్రణ అయి పోస్టల్ ద్వారా రైతు ఇంటికి వారం రోజులో రావలసి ఉండగా, నాలుగు నెలలైనా పత్తా లేకుండా పోయాయి. రైతులు తహసీల్దార్ ఆఫీస్ ల చుట్టూ ప్రదీక్షణలు చేసిన ఫలితం లేకుండా పోయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు, రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి రోజు తహసీల్దార్ ఆఫీస్ లో కనీసం 5 నుంచి 10 వరకు భూ రిజిస్ట్రేషన్ లు జరుగుతాయి.




## కాంగ్రెస్ అంటేనే

# రైతు ప్రభుత్వం

2లో..

### రాబోయే రోజుల్లో మంథని లో మరింత మార్పు తెస్తాం

### ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



*మంథని రూరల్ ప్రభాతవార్త:*

కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని రైత్నులటేనే కాంగ్రెస్ అని రైతుకు మేలు చేసేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.

## రాజన్న భక్తుల అలోచనలకు అనుగుణంగా

# ఆలయ అభివృద్ధి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న

### ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ

2లో...

*వేములవాడ, ప్రభాతవార్తా*

జన్న భక్తుల, పట్టణ ప్రజల ఆలోచనకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.ఆలయ అభివృద్ధి పనులను బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు అకస్మాత్తుగా తనిఖీ చేసి అధికారుల నుంచి పురోగతి వివరాలు తెలుసుకున్నారు.

# బయటపడుతున్న ఎన్ ఎల్ ఎం స్కీం లో అవినీతి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (ఎన్ ఎల్ ఎం) నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములలో భారీ అవినీతి జరిగింది. లబ్ధిదారులు, బ్యాంక్ అధికారులు పశు వైద్య అధికారులు కుమ్ముక్కై ఈ వ్యవహారాన్ని నడిపించినట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జగిత్యాల జిల్లాలో (ఎస్ ఎన్ ఎం) నేషనల్ లైవ్ స్టాక్ మిషన్లో 2021 నుండి2025 వరకు 157 మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 33 మందికి ఈ (ఎన్ ఎల్ ఎం) కోటి రూపాయల స్కీంమంజూరు అయినాయి. కాగా లబ్ధిదారులు వారి ఏరియాలో ఉన్న బ్యాంకులను సంప్రదించి బ్యాంకు ఖాన్ కాన్సెంటివ్ ఒప్పంద పత్రము తీసుకోవలసి ఉంటుంది. అనంతరం ఈ కోటి రూపాయల స్కీములో లబ్ధిదారులు 10 లక్షలు వాటా దనం బ్యాంకులో జమ చేయాల్సి ఉంటుంది. బ్యాంకు నుండి 50 లక్షలు లోన్ ఇస్తారు. మొదటి దపా షెడ్లు వేసిన తర్వాత నిబంధన ప్రకారం సంబంధిత వెటర్నరీ అధికారులు,బ్యాంకు సంబంధిత అధికారులు పరిశీలించి సమాచారాన్ని రాష్ట్ర ,కేంద్ర అధికారులకు చేరవేస్తారు. అనంతరం రెండవ దఫాలో కేంద్ర ప్రభుత్వము మరో 25 లక్షలు రూపాయలు సబ్సిడీ కింద డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయి. అనంతరం మూడో దఫా షెడ్లు, గొర్రెలు సంబంధిత అధికారులు పరిశీలించి అన్ని నిబంధన ప్రకారమే ఉన్నాయని రాష్ట్ర ,కేంద్ర అధికారులకు ఫైలు పంపించడంతో కేంద్ర ప్రభుత్వము మరో 25 లక్షల రూపాయలు సబ్సిడీ కింద లబ్ధిదారుల ఖాతాలో జమవుతాయి . ఈ ల కేంద్ర ప్రభుత్వము మొత్తం 50 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ఇంతవరకు బాగా ఉన్నప్పటికీ కొందరు లబ్ధిదారులు ఇట్టి అవకాశాన్ని ఆ సరాగ చేసుకొని పలు అవినీతికి పాల్పడ్డట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇందులో మరువులు లబ్ధిదారులు మొదటి విడతలో డబ్బులు బ్యాంకు నుండి 25 లక్షలు రూపాయలు పొంది సంవత్సరకాలం గడుస్తున్నప్పటికీ షెడ్లు నిర్మించకపోవడం 25 లక్షల స్వంత అవసరాలకు వాడుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు . అంతేకాకుండా కొందరు లబ్ధిదారులు ఒక కుటుంబంలో రెండు కోటి రూపాయల స్కీములు పొంది ఎలాంటి షెడ్లు వేయకుండానే బ్యాంకు పశు ,వైద్య అధికారులు, సంబంధిత అధికారులతో కుమ్ముక్కై షెడ్లు వేసినట్టు గొర్రెలు కొనుగోలు చేసినట్లు ,అధికారులు పరిశీలనచినప్పుడు. చిన్నగా చెట్లు వేయడం ఇతరుల గొర్రెలు ఆ ప్రాంతానికి తీసుకువచ్చి చూపెట్టి అధికారులను మచ్చిక చేసుకుని అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని ధృవీకరించి సంబంధిత ఫైలు సక్రమంగానే ఉన్నాయని రాష్ట్ర ,కేంద్ర అధికారులకు పంపించడంతో అలబ్ధిదారులకు పూర్తిస్థాయిలో రెండు స్కీం లలో సబ్సిడీ రుణంతోపాటు రెండు కోట్లు రూపాయలు వారి ఖాతాలో జమైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు.కాగా ఈ ఎన్ఎల్ ఎం స్కీములో నలుగురు లబ్ధిదారులు మాత్రమే పూర్తిస్థాయిలో షెడ్లు నిర్మించడం గొర్రె లను కొనుగోలు చేసి నిబంధన ప్రకారం ఈ స్కీమును కొనసాగిస్తున్నారు. మిగతా సుమారు 29 మంది లబ్ధిదారులు 10 లక్షలు వాటాదనం కింద బ్యాంకులో జమ చేసి బ్యాంకు నుండి లోను పొంది షెడ్ల నిర్మాణాలు చేయకపోవడం గొర్రెలు కొనుగోలు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు కొందరు లబ్ధిదారులు షెడ్లు వేయకుండానే గొర్రెలు కొనుగోలు చేయకుండానే సంబంధిత అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు వేరే సెల్లు చూపెట్టడం ఇతర ప్రాంతాల నుండి గొర్రెలను తెప్పించి సంబంధిత అధికారుల ను మచ్చిక చేసుకుని వారి సంబంధించిన ఫైలు పంపించడం లేదా లబ్ధిదారులతో స్కీములో వాటా దనం కింద కుముక్కై పాలుపంచుకోవడం నే ఈ వ్యవహారం సపిగా సాగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. కొందరు బినామీ పేర్లతో స్కీము పొంది బ్యాంకు సిబ్బందికి, పశు వైద్య అధికారులు , ఇతర అధికారుల తో కుమ్ముక్కై ఈ తథాంగమంతా నడిపిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాన్ని నడిపిస్తూ ఒక్కొక్క లబ్ధిదారు 25 లక్షల నుండి మొదలుకొని 50 లక్షలు, కోటి వరకు డబ్బులు పొంది అవినీతి కి పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు (ఎన్ ఎల్ ఎం) మిషన్లో బ్యాంకు నుండి డబ్బులు పొందుతూ షెడ్లు నిర్మించక పోవడం, మరికొందరు సబ్సిడీ డబ్బులు పొందుతూ ఇ తర ప్రాంతాలలో ఉన్న షెడ్లు గొర్రెలను చూపెడుతూ అధికారులను మోసం చేస్తూ కోట్లలో అవినీతికి పాల్పడుతున్న వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోని, అర్హులైన లబ్ధిదారులకు ఎన్ ఎల్ ఎం స్కీం పథకాన్ని వర్తింప చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.నిబంధన అతిక్రమిస్తే డబ్బులు రికవరీ చేస్తాం.. బొల్లం. ప్రకాష్ జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి, జగిత్యాల జిల్లా. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ లో అవినీతి జరిగినట్లు నా దృష్టికి రాలేదని ఇట్టి విషయమై విచారణ చేపడతామని ఎవరైనా నిబంధనల ప్రకారం నడుచుకోక స్కీమును పక్కదారి పట్టించి, అవినీతికి పాల్పడి డబ్బులు పొందుతే అట్టి లబ్ధిదారులను గుర్తించి ఆ డబ్బులను రికవరీ చేస్తామని పేర్కొన్నారు. కొందరు లబ్ధిదారులు మొదటి దశ 25 లక్షల రూపాయలు పొందారని పనులు ప్రారంభించలేదని వారికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని ఇంకా ఆలస్యం చేస్తే త్వరలో డబ్బులు రికవరీ చేసి నిబంధన ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు..

## కాంగ్రెస్అంటేనేరైతు ప్రభుత్వం రాబోయే రోజుల్లో మంథని లో మరింత మార్పు తెస్తాం

### ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

*మంథని రూరల్ ప్రభాతవార్త:*

కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని రైత్నులటేనే కాంగ్రెస్ అని రైతుకు మేలు చేసేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వర్యంలో బుధవారం రాత్రి మంథని మున్సిపల్ పరిధిలోని అంగులూరులో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్నలతో కలిసి ప్రారంభ్నిచారు. ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెద్ద ఎత్తున వరి ధాన్యం సేకరణ చేపడుత్నున్నదున రైతుకు జవాబు దారి తనంగా ఉండి పనిచేయాలని అన్నారు. ధ్యాన్యం అమ్ముకోవడం లో రైతు పడుతున్న కష్టాన్ని గుర్నిచి ఆనాడు తాను పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రతీ గ్రామానికి ధ్యానం కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చామని అన్నారు. సన్న వడ్లను పండ్నిచే రైతును ప్రోత్సహిచేందుకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ.500 బోనసు చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే తమ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని అన్నారు. అలాగే మంథని వ్యవసాయ మార్కెట్ యార్డులో మరిన్ని సౌకర్యాలు కల్పించి మరింత మెరుగు పరుస్తామని అన్నారు. అంతే గాకుండా రాబోయే రోజుల్లో అభివృద్ధి విష్నయలో మంథనిలో మరింత మార్పు చూస్తారని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికి గురయ్యారని, తడిసిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఏ మాత్రం అధైర్య పడవద్దని అన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, రైతులు మంత్రి శ్రీధర్ బాబును గజ మాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవి పర్వతాల్ యాదవ్, దాసరి లక్షి ్మ మొండయ్య, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అనిల్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమ, మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు తోట్ల తిరుపతి, పెరవేన లింగయ్య, జనగామ నర్సింగ రావు, మూల పురుషోత్తం రెడ్డి, శ్రీరాంబట్ల శ్రీనివాస్, అజ్నీఖాన్, లైశెట్టి రాజు, పెంటరి రాజు, పెరుగు తేజ పటేల్, కొట్టే పద్మ, ఆరెల్లి కిరణ్ గౌడ్, గుండా పాపారావు, వేల్పుల రాజు, పోలు శివ, నాంపల్లి సతీష్, చంద్రు రాజమల్లు, నక్క నాగేంద్ర, పలువురు జిల్లా, మండల అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## పత్తాలేని పాసుపుస్తకాలు..!

*కోనరావుపేటరూరల్,ప్రభా తవార్త:*

జిల్లాలోని వేలాది మంది రైతులు పట్టాదారు పాసుపుస్తకాల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగు నెలలుగా పట్టాదారు పాసు పుస్తకాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాసు పుస్తకాలు చెన్నైలో ముద్రణ అయి పోస్టల్ ద్వారా రైతు ఇంటికి వారం రోజులో రావలసి ఉండగా, నాలుగు నెలలైనా పత్తా లేకుండా పోయాయి. రైతులు తహసీల్దార్ ఆఫీస్ ల చుట్టూ ప్రదీక్షణలు చేసిన ఫలితం లేకుండా పోయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు, రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి రోజు తహసీల్దార్ ఆఫీస్ లో కనీసం 5 నుంచి 10 వరకు భూ రిజిస్ట్రేషన్ లు జరుగుతాయి. 13 మండలాల్లో నాలుగు నెలలుగా దాదాపు 2 వేలకు పైగా పాసు పుస్తకాల జారీ పెండింగ్ లో ఉంది.రైతుకు పొలం ఉంటే ఆ పొలానికి సంబంధించిన పాసుపుస్తకం ఆ రైతు చేతికి ఉండాలి. పొలం వివరాలు, విస్తీర్ణం, సర్వేనెంబర్, పట్టానెంబర్, ఆ పొలం ఆ రైతుకు ఎలాసంక్రమించింది,వారసత్వమా, లేక క్రయ, విక్రయమా, అది మాగానిభూమా లేక మెట్ట భూమా, నీటి పారుదల విషయాలు మొదలైనవన్నీ రైతు ఫోటోతో, తండ్రి పేరుతో, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్ల అనుసంధానంతో పూర్తి వివరాలతో పట్టాదారు పాసుపుస్తకం రూపుదాల్చి ఉంటుంది. సంబంధిత రైతు తన పొలానికిసంబంధించిన ఏ విషయాన్నైనా పట్టాదారు పాసు పుస్తకం ద్వారానే వివరాలను బహిర్గతం చేయగలరు. బ్యాంకు రుణం కావాలన్నా, సొసైటీలలో రుణంపొందాలన్నా,యూరియా కార్డులు పొందాలన్నా వ్యవసాయశాఖ ఇచ్చే సబ్సిడీ విత్తనాలు, ఎరువుల విత్తనాలు పొందాలన్నా, ఈ పట్టాదారు పాసు బుక్ ఎంతగానో ఉపయోగపడుతుంది. 1917 ప్రాంతంలో భూముల సర్వే జరిగింది. ఆసర్వే ప్రకారం రీసర్వే రిజిస్ట్రార్ (ఆర్.ఎస్.ఆర్), డైగ్లాట్లు రూపుదిద్దుకున్నాయి. అప్పట్లో ఆ భూముల వద్దకు, సర్వే వద్దకు రాని వారి భూములనుచుక్కల భూములుగా నమోదు చేశారు. అప్పటి ఆర్ఎస్ఆర్లోగ్రామ నత్తాలు, గ్రామకంఠాలు, కాలువ పోరంబోకులు, బంజర భూములు, ఆర్అండ్ బీ,పీడబ్లుయి, చెరువు స్థలాలు, నీటి కుంటలు తదితరాలను అప్పట్లో నమోదు చేశారు. అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములు, ఇనాం భూములు, వక్స్‌బోర్డు భూములు తదితరాలను కూడా నమోదు చేశారు. ఈ ఏడాది భారీ వర్షాలతో రైతు నష్ట పోయారు. పట్టా పాసు పుస్తకం ఉంటే రుణాలు పొందెందుకు, విక్రయాలు చేసేందుకు ఉపయోగపడే పాసు పుస్తకం లేకపోవడంతో తిప్పలు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పట్టా పాసు పుస్తకాలు రైతు ఇంటికి చేరేలా చూడాలని కోరుతున్నారు.



## రాజన్న భక్తుల ఆలోచనకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి

*వేములవాడ, ప్రభాతవార్తా*

జన్న భక్తుల, పట్టణ ప్రజల ఆలోచనకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.ఆలయ అభివృద్ధి పనులను బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు అకస్మాత్తుగా తనిఖీ చేసి అధికారుల నుంచి పురోగతి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయాభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన నిధులను మంజూరు చేశారని,శృంగేరి జగద్గురు విధిశేఖర భారతి స్వామివారి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల స్వామివారు స్వయంగా వచ్చి ఆలయ పరిశీలన చేసి పలు సలహాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఆలయ నిర్మాణ పనుల కారణంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవల కోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారి కళ్యాణం, కోడే మొక్కు, కుంకుమ పూజ, సత్యనారాయణ వ్రతం వంటి అన్ని సేవలు అక్కడ నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్టు వివరించారు...ప్రజల, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాభివృద్ధి జరుగుతోందని, అందరి సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని ,రాజన్న భక్తులు, వేములవాడ ప్రజలు, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, ఆలయ అధికారులు ఉన్నారు



# దళిత నేతపై కులం పేరుతో దాడి

**హత్యాయత్నం. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి.**

**ఏసీసీ, సీఐకి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఫిర్యాదు**

గోదావరిఖని , ప్రభాత వార్త:

దళిత నాయకుడు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు కనకం గణేష్పై



కులం పేరుతో దూషించి, దాడి చేసి, హత్యాయత్నం చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బహుజన్ సమాజ్ పార్టీ ,ధర్మ సమాజ్ పార్టీల నాయకులు బుధవారం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్‌టౌన్ సీఐలను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు....విటల్ నగర్‌కు చెందిన కనకం గణేష్ సోమవారం రాత్రి అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి వస్తుండగా, అదే ప్రాంతంలోని ఓ కిరాణా దుకాణం వద్ద కూల్‌డ్రింక్ తీసుకున్నారు. ఈ సమయంలో విటల్ నగర్‌లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా బెల్ట్ షాపు (మద్యం) నడుపుతున్న రంజిత్ యాదవ్ అనే వ్యక్తి ఆయనను ఇంటి వద్ద దింపుతానని మాట్లాడాడు. ఇంటికి వెళ్ళిన తర్వాత గణేష్‌ను తీవ్రంగా దూషించడమే కాక, కర్రలు, ఇనుప రాడ్లతో తలపై, మెడపై, వీపుపై, కాళ్లపై అతి దారుణంగా దాడికి పాల్పడ్డాడు. మాదిగ కులం పేరుతో దూషిస్తూ, ఇంట్లోకి తీసుకువెళ్లి చంపేందుకు ప్రయత్నించినట్లు బాధితుడి తరపు నాయకులు ఏసీపీ, సీఐలకు ఇచ్చిన



ఫిర్యాదులో పేర్కొన్నారు. బెల్ట్ షాపులు నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్న రంజిత్ యాదవ్, అతనికి సహకరిస్తున్న మాజీ కార్పొరేటర్ చుక్కల శ్రీనివాస్ యాదవ్పై అదే కాలనీకి చెందిన ఒక నాయకుడు ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేశారు. అయితే, ఈ ఫిర్యాదును కనకం గణేష్ చేశారన్న అనుమానంతోనే రంజిత్ యాదవ్ ఈ దాడికి పాల్పడ్డాడని సంఘం నాయకులు తెలిపారు "మాకు ప్రజాప్రతినిధి ఉన్నాడు, మీరు ఏం చేస్తారో చేసుకోండి" అంటూ నిందితులు దురుసుగా ప్రవర్తిస్తూ, బాధితుడిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధం లేని విషయంలో దళిత నేత గణేష్‌ను అకారణంగా కులం పేరుతో దూషించి, దాడి చేసి, హత్యాయత్నం చేసిన రంజిత్ కుమార్, అతనికి సహకరించిన చుక్కల శ్రీనివాస్‌పై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుహత్యాయత్నం కేసునమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఏసీపీ, సీఐలను కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, ఇరుగురాళ్ల కిష్టయ్య, బూడిద మహేందర్, పంజా అశోక్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, నాయకులు రవికుమార్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పోచన్న, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఏ. కరీం, శనిగరపు చంద్రశేఖర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కుమారుడి ఆత్మహత్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలో బుధవారం తీవ్ర విషాదం. చోటు చేసుకుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ దంపతుల కుమారుడు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విశ్వతేజ (17) బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే... కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్



లో అడ్మిషన్ పొంది ప్రస్తుతం పెద్దపల్లి ట్రినిటీ కళాశాలలో చదువుతున్న విశ్వతేజ, మంగళవారం రాత్రి హాస్టల్‌కు వెళ్లనని తల్లిదండ్రులతో గొడవపడి, వారు మందలించారనే మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బుధవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని బంధం పల్లి శివారులో స్విమ్మింగ్ కోసం పెద్దపల్లి పట్టణం నుండి యువకులు వ్యవసాయ బావి దగ్గరకు రాగా మృతుడి చెప్పులు, సెల్ ఫోన్ కనిపించడంతో అనుమానం రావడంతో పెద్దపల్లి పోలీసులకు, సమాచారం అందజేశారు. వెంటనే ఎస్సై లక్ష్మణరావు ఘటనాస్థలికి చేరుకొని సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, దాదాపు రెండు గంటలకు పైగా గాలింపు చర్యలు చేపట్టిన అనంతరం వ్యవసాయ బావిలో ఉన్న విశ్వతేజ మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడి మరణంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపసురేందర్ దంపతుల రోదనలు మిన్నంటాయి. ఈ విషాద ఘటనతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది. ప్రజాప్రతినిధులు, బంధువులు కూడా ఘటనాస్థలికి చేరుకుని, శోకార్తులైన కుటుంబాన్ని ఓదార్చారు. విషాద ఘటన తెలుసుకున్న సాంఘిక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సాంఘిక శాఖచింతకుంట విజయ రమణారావు, టీఎస్జీవో జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి, జడల సురేందర్, ఎమ్మెల్యే విజయ రమణారావు సతీమణి విజయ రమణారావుపావని, విశ్వతేజ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈర్ల స్వరూప సురేందర్ దంపతులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈర్గు స్వరూప సురేందర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి పావని నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి యువకుల అరెస్ట్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు సీసీస్ సీఐ ఎం. శ్రీనివాస్, సిబ్బంది, కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవిల ఆధ్వర్యంలో, ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో, రైల్వే స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు షేక్ అమన్ ఫైజు రజా, ఎండీ. ముఖీం ముక్తదార్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 210 గ్రాముల గంజాయి ని , రెండు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయగా, మరొక వ్యక్తి పరారీ లో ఉన్నాడు. కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు మాట్లాడుతూ గంజాయిని ఎవరు తాగిన, అమ్మేనా, రవాణా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతాయన్నారు.

## పెళ్లి రోజు నాడే తీవ్ర విషాదం

**ఉరి వేసుకొని కాంట్రాక్ట్ కార్మికుడు మృతి**

యైటింక్లయిన్ కాలనీ: ప్రభాతవార్త



కాంట్రాక్ట్ కార్మికుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం 8వ కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండారి శ్రీనివాస్ (42) తాడిచెర్లలోని ఓబీ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికునిగా పని చేస్తున్నాడు. భార్య ఓ ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తోంది. అయితే ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో శ్రీనివాస్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాకపోగా మృతుడి భార్య బండారి స్వర్ణలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం...!

**- మరొకరికి తీవ్ర గాయాలు**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:






హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులోని రైస్ మిల్లు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. వివరాల ప్రకారం... మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన నందిపేట హర్షిత్ (18), అతని బంధువు త్రినేష్‌తో కలిసి ద్విచక్ర వాహనం పై హుజురాబాద్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో సిర్సపల్లి శివారులోని రైస్ మిల్లు వద్ద వారి వాహనాన్ని గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హర్షిత్, త్రినేష్ ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన తరువాత, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వారిని వరంగల్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం హర్షిత్ మృతి చెందాడు. గాయపడిన త్రినేష్ చికిత్స పొందుతున్నాడు. మృతుడు హర్షిత్ తండ్రి శ్రీనివాస్, తల్లి పుష్పలత, అతనికి శ్రీహర్షిత అనే సోదరి ఉంది. మృతుడు తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కరుణాకర్ తెలిపారు. గుర్తుతెలియని వాహనం కోసం గాలిస్తున్నారు. ప్రమాద సమయంలో హర్షిత్ హెల్మెట్ ధరించి లేకపోవడం వల్లే తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు కోల్పోయాడని, తలకు హెల్మెట్ ఉంటే బతికేవాడు అని పలువురు వ్యాఖ్యానించారు. ఈ విషాద ఘటన రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన ఆవశ్యకతను మరోసారి నొక్కి చెప్పింది.

## టిప్పర్ ఢీకొని గొర్రెల మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన పల్లపు మల్లయ్య, వడ్డెర, పెగడపల్లి గ్రామ శివారులో ఉన్న సబ్ స్టేషన్ దగ్గర బుధవారం టిప్పర్ ఢీకొని ఏడు గొర్రెలు అక్కడికి అక్కడే మృతి చెందాయి రెండు గొర్రెలు గాయాల పాలయ్యాయి

## పోత్కపల్లి లో పోతురాజు విగ్రహం ధ్వంసం.

**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో ఈ మధ్య కాలంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయం ముందున్న పోతరాజు విగ్రహాన్ని మద్యం మత్తులో ఉన్న వ్యక్తి బుధవారం రాత్రి ధ్వంసం చేసినట్లు తెలిసింది కాగా విగ్రహ దినోత్సవానికి పాల్పడిన వ్యక్తిది ఉత్తరకాండ్ రాష్ట్రంలోని హరిద్వార్ కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు స్థానికులు తెలిపారు విగ్రహం ధ్వంసానికి పాల్పడిన దుండగుల్ని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలుస్తోంది.



## పొలాస వ్యవసాయ క్షేత్ర పర్యటన

**భీమారం, ప్రభాతవార్త:**

విద్యార్థులకు సైన్స్, వ్యవసాయంలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించే లక్ష్యంతో భీమారం మండలం వెంకట్రావుపేట పీఎం శ్రీ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస ను సందర్శించారు. క్షేత్ర స్థాయి పర్యటన ద్వారా విద్యార్థులు అనేక నూతన, ఆసక్తికరమైన అంశాలను నేర్చుకున్నారు. పరిశోధన క్షేత్రంలోని శాస్త్రవేత్తలు విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతికత గురించి వివరంగా వివరించారు. ముఖ్యంగా ఆటో మేటిక్ వెదర్ రిపోర్ట్ ద్వారా వాతావరణంలోని కీలక అంశాలైన గాలిలో తేమ, గాలి దిశ, వేగం, అలాగే మట్టిలో నీటి శాతం, ఉష్ణోగ్రత వంటి వాటిని ఎలా తెలుసుకోవచ్చో ప్రత్యక్షంగా చూపించారు. వీటితో పాటు, వ్యవసాయానికి ఎంతో ముఖ్యమైన వర్మీ కంపోస్టు తయారీ విధానం, సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, మట్టి పరీక్షలు, పోషకాలు, ఆరోగ్యకరమైన పంటలకు మట్టి నాణ్యత ఆవశ్యకత, వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, ఆధునిక వ్యవసాయంలో వాటి పాత్ర, పాలీహౌస్, గ్రీన్ హౌస్‌లో పంటలు,



నియంత్రిత వాతావరణంలో పంటల సాగు విధానం, వివిధ రకాల నూతన వంగడాలను తయారు చేసేందుకు శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని విద్యార్థులకు వివరించారు. ప్రత్యక్ష అనుభవం ఎంతో ముఖ్యం పాఠశాలలో కేవలం బోధనతో పాటు, ఇలాంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని కల్పిస్తాయని, ఇది వారి అభ్యాస ప్రక్రియకు మరింత సహాయపడుతుందని ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి తెలిపారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను వాస్తవ ప్రపంచంలో ఎలా అన్వయించవచ్చో తెలుసుకోవడానికి ఈ పర్యటనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలి

**కథలాపూర్, ప్రభాతవార్త :**



కథలాపూర్ మండలం లో జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కాశవతుల లక్ష్మీరాజం ఆధ్వర్యంలో కథలాపూర్ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిజెఐ గవాయిపై దాడి అంటే భారత రాజ్యాంగంపై దాడి అన్నట్టే వెంటనే నిందితుడు పై కేసు చేసి కఠినంగా శిక్షించాలని తెలిపారు ఈ దాడి జరిగి నెల రోజులు గడుస్తున్నా సుమోటోగా కేసు చేయకపోవటాన్ని నిరాశిస్తూ ఈనెల 17వ ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ ని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి కథలాపూర్ మండలంలోని అన్ని దళిత సంఘాలు, మేధావులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు అన్ని కులాలకు, మతాలకు, అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కథలాపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మారంపెల్లి వినోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం గజ్జల దశ కుమార్, ఎర్రోళ్ల నితిన్, ఆయిల్ వారి కిరణ్, ఎర్ర ప్రభు, పాండుర నిఖిల్, అరుణ్, రాము, నవదీప్,సాయి, భూమేష్, తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే



డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణీ చేశారు. ఒక కోటి నలభై మూడు లక్షల పదహారు వేల ఐదువందల ఎనభై ఎనిమిది రూపాయల విలువగ143 కళ్యాణ లక్ష్మి !! షాదీ ముబారక్ చెక్కులతో పాటు కోరుట్ల మండలానికి చెందిన రెండు లక్షల తొంభై ఎనిమిది వేల రూపాయల విలువగ13 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు..పేద యువతి వివాహానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మ, షాదీ ముబారక్ వంటి పథకాలు కేసీఆర్ గారు ప్రాంభించారని ఎమ్మెల్యే అన్నారు.ˇప్రజలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని, 420 హామీలు నెరవేరుస్తామన్న వాగ్దానం కేవలం మాటల్లోనే మిగిలి పోయిందనన్నారు. అబద్ధాలు, వంచనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు అందరూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్నారన్నారు.ˇబీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రూపకల్పన చేసికళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమావంటి పథకాలు వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగించాయని,ˇప్రజల అభివృద్ధి – సంక్షేమమే బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్యమని, కేసీఆర్ ఆలోచనలతో ముందుకు సాగుతూ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాడిశెట్టి రాజేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మేడిపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్,ప్రజా ప్రతినిధులు , రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన సెంటర్లలోనే ధాన్యం అమ్మకాలు చేపట్టాలని ప్రభుత్వం ప్రతి వడ్లు, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు మార్గం నరసారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ యూత్ సభ్యులు మార్గం నవీన్ మధుకర్, రాజేందర్, ప్రవీణ్, రాజు,భీమేష్ ,ఐకెపి సిబ్బంది, గ్రామ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## కదిలివనం పోస్టర్ ఆవిష్కరణ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని కేరళ హై స్కూల్ లో కదిలివనం సినిమా పోస్టర్ను పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ సినీ డైరెక్టర్ రాజు నరేంద్రలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ఈ సినిమా అడవుల సంరక్షణ గురించి, విద్యార్థులు అడవులను రక్షించుకునే బాధ్యత, అడవుల ప్రాముఖ్యత వంటి అంశాలపై ఈ సినిమా చిత్రీకరించడం జరిగిందన్నారు. పాఠశాలల విద్యార్థులతో తీసిన సినిమా అని, ఈ సినిమా అందరూ చూడాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారీ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థి లోకంలో నైతికలు పెంపొందించాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు కూడా సమాజం, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మన తెలంగాణ భాష, యాశతో పాటు తెలంగాణ కళాకారులతో తీసిన సినిమా అని, నేడు మనం అడవులను రక్షి ంచుకోవడం ద్వారా రాబోయే తరాలకు ఆయువు అందించిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు మల్లికార్జునరెడ్డి, విశ్వవర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ సెలీనా బారీ, చైర్మన్ ఎంఏ హాది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కథలాపూర్, ప్రభాతవార్త :**





తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగాతిరుకోవెల శరత్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కురుమెల్లి కరుణాకర్, అసోసియేట్ అధ్యక్షునిగా ఆడెపు రాము, ఉపాధ్యక్షులుగా చెదల హన్మన్లు, దార సుమన్, గుండవేని వంశీకృష్ణ, నేరెళ్ల స్రవంతి, అదనపు ప్రధాన కార్యదర్శిగా వంగ పర్శరాములు, కార్యదర్శులుగా మూటపెల్లి ప్రసాద్, రాజుల నాగరాణి, అదుర్తి సతీష్ కుమార్, మోతె సారిక, జిల్లా కౌన్సిలర్లు యాగండ్ల గంగాధర్, బేతి సాయికృష్ణ, సుంకవర రాజేష్, మేదిని దేవయ్య, గుండ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా తూడూరి సతీష్ గౌడ్, ఎన్నికల పరిశీలకులుగా గంగుల రణధీర్ వ్యవహరించారు.

## కొండాపూర్ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి క్విజ్ పోటీకి ఎంపిక

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ స్టేట్ పీజీహెచ్ఎం అసోసియేషన్ వారు నిర్వహించిన జగిత్యాల జిల్లాస్థాయి క్విజ్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ మండలంలోని మేడిపల్లి పదవ తరగతి విద్యార్థి గుండోజి రణజయి గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఏఎంసి చైర్మన్ జంగిలి రాధ, ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖాలిద్, పాఠశాల ఉపాధ్యాయులు, కొండాపూర్ గ్రామస్తులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి పరామ

**కథలాపూర్, ప్రభాతవార్త :** మండలంలోని పోసానిపేట గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జవిడి రఘుపతి రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆయన కుటుంబాన్ని బిజెపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, బిజెపి నాయకులు పోసానిపేట రవి తదితరులున్నారు.



# హలో మాల.. చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

చందుర్తి నవంబరు 12: ప్రభాతవార్త

రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం మని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో బుధవారం రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబరు 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందన్నారు. వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో



కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు సంఘం అధ్యక్షులు యేసుకుమార్,నాయకులు నీరటి ప్రసాద్, బత్తుల. శ్రీనివాస్, పాటి జ్యోతికుమార్, నీరటి. సురేష్, బండ శ్రీనివాస్ ఆశీనిపర్తి సురేష్,బత్తుల అశోక్, బత్తుల ప్రభాకర్, రాగుల సుబ్రహ్మణ్యం, బత్తుల వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చడంతో భూసారం తగ్గిపోతుంది

చందుర్తి,నవంబరు 12 ప్రభాతవార్త



వరి కొయ్యలను కాల్చడంతో భూసారం తగ్గిపోతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గారాజు అన్నారు.చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో వరి పంట క్షేత్రాలను బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గిపోతుందన్నారు. పొలంలో కలియ దున్నితే అది సేంద్రియ ఎరువుగా మారి భూమికి మేలు చేస్తుందన్నారు. కొయ్యలను కాల్చడం వల్ల మిత్ర పురుగులు, భూమిలోని పోషకాలు తగ్గిపోతాయన్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలుభూసారం తగ్గిపోతుందని వరి కొయ్యలు కాల్చితే భూమిపై ఉన్న పైపొర గట్టిపడి నీరు భూమిలోకి ఇంకడం తగ్గిపోతుందన్నారు.పోషకాలు ఆవిరైపోతాయని నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పంటకు మేలు చేసే పోషకాలు ఆవిరైపోతాయన్నారు. భూమిలోని మిత్ర పురుగులు, ఎర్రలు చనిపోతాయన్నారు. భూసారం తగ్గడం, పోషకాలు కోల్పోవడం వల్ల దిగుబడి తగ్గుతుందన్నారు. వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందన్నారు. వరి కొయ్యలు పొలంలో కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారతాయన్నారు. భూమికి అవసరమైన పోషకాలు తిరిగి లభిస్తాయని, కొయ్యలు త్వరగా కుళ్లిపోవడానికి దున్నే ముందు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను చల్లవచ్చు,న్నారుఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష రైతులు పాల్గొన్నారు.

## గీత కార్మికుని కుటుంబానికి పరామర్శ

- ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని

రాష్ట్ర అధ్యక్షుని డిమాండ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన నల్లగొని కొమురయ్య అనే గీత కార్మికుడు మూడు రోజుల క్రితం తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మరణ వార్త సమాచారం అందుకొన్న సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు పరశురాములు గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లు దొమ్మాటి రాజమల్లు, బొంగోని రాజయ్య గౌడ్, మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు రాజారాం లతో పాటు వివిధ గ్రామాల నాయకులు బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకోని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 1200 కోట్ల ఎక్స్‌గ్రేషియాను విడుదల చేసి గీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశాడు. కాగా కొమురయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించి ఆదుకోవాలని కోరాడు. ఈ పరామర్శ లో మండల ఉపాధ్యక్షుడు చేపూరి మొగిలి గౌడ్, గౌరవ అధ్యక్షుడు పల్లె రాజమల్లు గౌడ్, కోశాధికారి బుర్ర రాములు గౌడ్, మండల నాయకులు తిప్పని చందయ్య, ఓ. శ్రీకాంత్ గౌడ్ తో పాటు గ్రామ గౌడ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అమరుడు చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయండి.

ఐ. కృష్ణ పిలుపు...

గోదావరిఖని, ప్రభాత వార్త:

భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట సిద్ధాంతకర్త, అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వర్ధంతి సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**సైద్ధాంతిక అధ్యయనం, సాహసోపేత ఆచరణే మార్గం**

ఈ సందర్భంగా ఐ. కృష్ణ మాట్లాడుతూ... భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి కామ్రేడ్ సీపీ (చంద్ర పుల్లారెడ్డి) తన జీవితమంతా కృషి చేశారని కొనియాడారు. ఆయన ప్రబోధించిన లోతైన సైద్ధాంతిక అవగాహనను, సాహసోపేతమైన ఆచరణను కార్యకర్తలు నేర్చుకోవాలని ఉద్బోధించారు. విప్లవోద్యమం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధిగమించడానికి సీపీ మాదిరిగా తీవ్రమైన సైద్ధాంతిక అధ్యయనాన్ని కొనసాగించాలని, కఠిన పరిస్థితుల్లోనూ పట్టుదలతో పనిచేయాలని పిలుపునిచ్చారు హైదరాబాద్‌లో వర్ధంతి నసీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఐ. కృష్ణ తెలిపారు. ఈ సభకు కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు



ఈ. నరేష్, ఐ. రాజేశం, ఎం. దుర్గయ్య, జీ. మల్లేశం, ఎం. కొమరయ్య, పి. మొండయ్య, కే. ఎల్లయ్య, ఎస్. ప్రసాద్, కాంపెల్లి మల్లేశం, రేణిగుంట్ల సదానందం, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## కారు ఢీకొని ప్రభుత్వ ఉపాధ్యాయుని మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని కోర్టు చౌరస్తా సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు కథ నెంబర్ రాంనగర్ కు చెందిన ఆవుల రవి 42 జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. బుధవారం పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కోర్టు సమీపంలో అకస్మాత్తుగా రోడ్డుమీదికి వచ్చిన కారు రవి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది రోడ్డుపై పడిపోయిన రవి పైనుండి అదే సమయంలో వేగంగా వచ్చిన లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## పోలంపల్లిలో బండి సంజయ్ సైకిల్‌ల పంపిణి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను బుధవారం పోలంపల్లి పాఠశాలలో పంపిణి చేసారు.స్థానిక బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ సైకిల్ లే కాకుండా 10 వ తరగతి వారి పరీక్ష ల ఫీజు లను కూడా కేంద్ర మంత్రే చెల్లించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.సైకిల్ లతో పాటుగా విద్యార్థుల పరీక్ష ఫీజులను చెల్లిస్తున్నటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జ్ మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వొద్నాల రవీందర్,పడాల శ్రీనివాస్ గౌడ్,పడాల సారయ్య, రాపర్తి రవీందర్, బుడిగే మహేష్,బుడిగే నరేష్, కాశవేణి రాజు,పచ్చిమట్ల మల్లయ్య, పడాల తిరుపతి,రేగూరి సుగుణాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఏఎస్ఐ మడుపు రామచంద్రం కన్నుమూత

పోలీస్ శాఖలో విషాదం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



పోలీస్ శాఖలో సీనియర్ ఫోటోగ్రాఫర్‌గా పనిచేసి, రిటైర్ అయిన ఏఎస్ఐ మడుపు రామ చంద్రం బుధవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో కన్నుమూశారు. అనారోగ్య కారణంగా కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖకు రామచంద్రం అందించిన సేవలు మరువలేనివని సీనియర్ ఫోటోగ్రాఫర్‌గా ఆయన చేసిన కృషి ఎంతో మందికి ఆదర్శప్రాయం అని జిల్లా పోలీసు అధికారులు ఆయనను గుర్తు చేసుకున్నారు.

## దళిత కాలనీలో పనిచేయని బోరు పంపు

పట్టించుకోని అధికారులు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూ నిటీ హాల్ భవనం వద్ద ఉన్న బోరు పంపు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని, దళిత కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని అంబేద్కర్ భవనం వద్ద ఉన్న బోర్ పంపు పనిచేయక, 20 రోజులు గడుపు తున్నప్పటికీ సంబంధిత గ్రామ అధికారులు మరమ్మత్తులు చేపట్టక పోవడంతో స్థానిక ప్రజలకు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. గ్రామ అధికారుల పాలనలో ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్ పంపును మరమ్మతులు చేపట్టి కాలనీ ప్రజలకు నీటిని అందించాలని దళిత కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు అందుబాటులో లైన్స్ క్లబ్ సేవలు

ఉచిత క్యాన్సర్ శిబిరానికి విశేష స్పందన .
మెటుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు.
శిబిరాన్ని ప్రారంభించిన ముద్దం రాజేంద్రప్రసాద్.

**మల్లాపూర్,ప్రభాతవార్త:** ప్రజలకు లయన్స్ క్లబ్ సేవలు అందించాలనే సంకల్పంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసినట్లు మెటుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు.మల్లాపూర్ లో మెట్పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు అధ్యక్షతన మల్లాపూర్ గ్రామంలో బసవతారక ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో గ్రామ మల్లాపూర్ ప్రజల కోసం పరిసర గ్రామాలకు కోసం ఉచిత క్యాన్సర్ శిబిరమును లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాస్ లైన్స్ క్లబ్ సభ్యులు, బసవతారక వైద్యులు బుధవారం ప్రారంభించారు.క్యాన్సర్ శిబిరాన్ని మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముద్దం రాజేంద్రప్రసాద్ గౌడ్, డాక్టర్ వాహిని రావుతో కలిసి ప్రారంభించారు.బసవతారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్ రవి శంకర్,రేణుక,ప్రవళిక, హారీష్,రేడియోలోజిస్ట్ లక్ష్మణ్,పీఆర్ఓ మేనేజర్ బిందు, పబ్లిక్ హెల్త్ మేనేజర్ ప్రేరణ లు ఉచిత క్యాన్సర్ శిబిరంకు వచ్చిన చికిత్స చేశారు.అనంతరం క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మల్లాపూర్ లో దాదాపు 400 పైగా మందికి పరీక్షలు చేయడం జరిగిందని, అలాగే మల్లాపూర్ లో చేయడం జరిగిందన్నారు.ఈ చికిత్స చేసుకోవాలంటే ఒకరికి రూ.10000 పైగా ఖర్చు అవుతుందని దీనిని



ప్రజల సద్వినియోగ నిమిత్తం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే రోజువారిగా దయాబెటిక్ టెస్ట్ కార్యక్రమం జరుగుతుందని లయన్స్ క్లబ్ పేదల సేవా కార్యక్రమాల కోసం ఉన్నదని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ సేవలో ముందుంటుందని ఉచిత కంటి వైద్య శిబిరం గుండె ఉచిత వైద్య శిబిరం అలాగే క్యాన్సర్ ఉచిత శిబిరాలు మరియు పలు సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు బియ్యము దుప్పట్లు అలాగే హాస్టల్లో వాటర్ ఫిల్టర్స్ ప్రభుత్వ స్కూల్లో వాటర్ ట్యాంకులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈకార్య క్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్,పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, ముద్దం రాజేంద్ర ప్రసాద్ గౌడ్, ప్రసాద్ డాక్టర్ వాహిని రావు , రుద్ర రాంప్రసాద్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఎంపీడీవో సురేష్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి ఎంపీడీఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సురేష్ ను మెటుపల్లి కాంగ్రెస్ నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సన్మానించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..మండల అభివృద్ధికి తమ వంతుగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తిప్పిరెడ్డి అంజిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం దీక్షకు దిగిన మహిళ

కాంగ్రెస్ నాయకుడు చెప్పినట్లు వింటేనే ఉద్యోగమట..

గాంధీ విగ్రహం వద్ద రెండవ రోజు నిరాహారదీక్ష కు దిగిన మాజీ వివోఏ.

**మల్లాపూర్,ప్రభాతవార్త:** అకారణంగా ఉద్యోగం నుండి తొలగించారని, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ చెప్పినట్లు వింటేనే ఉద్యోగం ఇప్పిస్తాడని ఆరోపిస్తూ న్యాయం కోసం మాజీ వివోఏ రెండవ రోజు నిరాహారదీక్షకు దిగిన ఘటన మండలంలోని రేగుంట గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే..బాధితురాలు ఇనుగుర్తి సరిత కథనం ప్రకారం.. రేగుంట గ్రామంలో గతంలో బీఆర్ఎస్ పార్టీకి తాను అనుకూలంగా ఉన్నానని కారణంతో, తనపై వ్యక్తిగతంగా కక్ష గట్టి బీజేపీలో వివోఏ గా పనిచేస్తున్న నన్ను ఉద్యోగం నుంచి అకారణంగా తొలగించారని, గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ చెప్పినట్లు వింటేనే మళ్లీ ఉద్యోగం ఇప్పిస్తానని అంటూ బెదిరింపులకు పాల్పడు తున్నాడని వాపోయింది.




మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన సరిత ఆరోపించారు.అదే నాయకుడు మా గ్రామంలో వేరే వాళ్లకు వీవోఏ ఉద్యోగం ఇప్పించడానికి మహిళా సంఘాల సభ్యులకు ఇష్టం లేకపో యినప్పటికీ భయభ్రాంతులకు గురి చేసి సంతకాలు సేకరించినట్లు తెలిపింది.రేగుంట గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు తనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని ఈవిషయంలో సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తన వీవోఏ ఉద్యోగం తిరిగి ఇప్పించాలని ఆమె కోరారు. అలాగే,మాజీ ఎంపీటీసీతో తనకు ప్రాణ భయం ఉందని, తనను తరచూ అన్ని రకాలుగా వేధిం పులకు గురిచేస్తున్నాడని ఇటీవల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు.న్యాయం కోసం మహిళ నిరాహారదీక్ష వ్యవహారం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా.. అధికారులు ఈవిషయంలో నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

## మొదటి అస్మిత లీగ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఈనెల 24న మెట్టుపల్లి మినీ స్టేడియంలో జరిగే అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం ఇబ్రహీంపట్నం లో ప్రధాన రహదారి వెంబడి ఇందిరమ్మ చౌరస్తా నుంచి బస్టాండు వరకు మోడల్ స్కూల్ విద్యార్థులు, కేజీబీ విద్యార్థులు, జెడ్పిఎస్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ అస్మిత లీగ్ పోటీలను భారతదేశంలోని వివిధ జిల్లాలో దాదాపు 300 జిల్లాలో పోటీలో నిర్వహిస్తున్నారని, మారుమూల గ్రామీణ బాలికలను క్రీడాకారులుగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం తో ఈ లీగ్ ప్రాథమిక లక్ష్యం, మహిళలను భాగస్వామ్యాన్ని పెంపొందించడం ప్రోత్సహించడం క్రీడా పర్యావరణ బలోపేతం చేయడం జరుగుతుంది. జిల్లాలోని ప్రతిభను గుర్తించడానికి అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రతి జిల్లాలో గుర్తింపు బృందం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఆదేశాలు మేరకు మన ఈనెల 24న మెట్ పల్లి మినీ స్టేడియంలో అస్మిత లీగ్ పోటీలను విజయవంతం చేయాలని కోరుతూ తల్లిదండ్రులు విద్యార్థులను తప్పనిసరి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరుతూ ర్యాలీ చేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య, ఏ ఏ నరేష్, ఎస్ ఓ రజిత, క్రీడా ఉపాధ్యాయులు ఎం రాజు, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే దాము సేవలు చిరస్మరణీయం

బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణారెడ్డి (దాము) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. బుధవారం దాము 18వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని దాము విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు అలాగే పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ లు మాట్లాడుతూ మెట్టుపల్లి నియోజకవర్గం లో కరీంనగర్ అదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల కోరిక బాధనకుర్తి వంతెన నిర్మాణం, అలాగే ప్రతి గ్రామంలో మంచి నీటి ట్యాంక్ నిర్మాణాలు, పుష్కర ఘాట్లకు రహదారి నిర్మాణాలు దామన్న హయాం లోనే జరిగాయని తెలిపారు. ఆయన చేసిన సేవలు నియోజకవర్గ ప్రజలు గుర్తు చేసు కుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లెపు శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, ఇల్లెందుల శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, ఉపాధ్యక్షులు జుంగుల అనిల్ గౌడ్, బొడ్ల నాగేష్, పట్టణ కార్యదర్శి బొడ్ల ఆనంద్, మర్రి భాస్కర్, అరిగేలా రాకేష్, బీజేవైఎం నాయకులు బొడ్ల గౌతం, కొయ్యల లక్ష్మణ్, దండికె నరసయ్య, ధనుంజయ్, మార్గం గణేష్, ఎర్రోళ్ల అంజయ్య, గణేష్ బాబు, సుతారి భూమారెడ్డి, శ్రీనివాస్ చారి, గటాడి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కలివి వనం పోస్టర్ను ఆవిష్కరించిన జ్ఞానోదయ కళాశాల విద్యార్థులు

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన పూసాల రాజ్ నరేందర్ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం ప్రకృతి భావజాలంతో రూపొందిన కలివి వనం చిత్రం ఈనెల 21న విడుదల కావస్తున్న సందర్భంలో బుధవారం పట్టణంలోని జ్ఞానోదయ కళాశాల కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ పోస్టర్ ను విద్యార్థులచే ఆవిష్కరించారు. అనంతరం మన పరిసర ప్రాంతానికి జగ్గాసాగర్ గ్రామానికి చెందిన మన ప్రాంత వ్యక్తి చిత్ర దర్శకుడిగా దర్శకత్వం వహించిన సందర్భంగా దర్శకుడు పూసాల రాజ్ నరేంద్ర ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... మన ప్రాణాధారం పంచభూతాలను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత. మన ప్రాంత వ్యక్తి దర్శకత్వం వహించడం మనకెంతో గుర్తింపు వస్తుందని మనందరం సినిమాను వీక్షి ంచాలని కోరారు. అనంతరం సినిమా దర్శకుడు పూసాల రాజ్ నరేంద్ర మాట్లాడుతూ... వన సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ చిత్రాన్ని రూపొందించామని, రాబోయే తరాలకు హరిత వాతావరణం అందించడం మనందరి లక్ష ్యంగా ఉండాలనే ఉద్దేశంతో తీసిన చిత్రం కావున విద్యార్థులు అందరూ సినిమా చూసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు రాజకుమార్, శివ, రమేష్, విక్రమ్, భవాని,రాజపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండలం డబ్బా గ్రామంలో ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. రైతులు వ్యాపారస్తులుగా, యజమానులుగా ఎదగాలనే లక్ష ్యంతో ఏర్పాటైన ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ తరఫున ఈ కొనుగోలు కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం తహసిల్దార్ వరప్రసాద్, ఎఫ్‌పిఓ చైర్మన్ కుంభాల రాజారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు దళారుల మోసపూరిత ప్రలోభాలకు లోనుకాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం విక్రయించి, కనీస మద్దతు ధర పొందాలని సూచించారు. ఎఫ్‌పిఓలు రైతుల శ్రేయస్సు కోసం ముందుండి పనిచేస్తే గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ డైరెక్టర్ భూస రాజేశ్వర్, గంగారెడ్డి మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, లింగన్న, మహేష్, అరుణ్, భూమేష్, మల్లేష్, గంగాధర్, సతీష్, కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్, వీడిసి చైర్మన్ జానశంకర్ శ్రీధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలి

డంప్ యార్డులో తడి, పొడి చెత్త వేరు చేయాలిఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు ఆవరణ శుభ్రంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కొత్త చెరువును ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. చెరువు కట్ట పైకి వెళ్లి, పరిసరాలు సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు పరిసరాలు మొత్తం శుభ్రం చేయాలని, చెత్తాచెదారం, చెట్లు తొలగించాలని సూచించారు. ఇక్కడ అవసరమైన యంత్రాలు, సామగ్రిపై ప్రతిపాదనలు పంపాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

**నిర్వహణ సక్రమంగా చేపట్టాలి**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను



ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానం, ఆవరణ పరిసరాలు పరిశీలించారు. నిర్వహణ సక్రమంగా చేపట్టాలని అన్నారు. కంపోస్ట్ షెడ్ ను పరిశీలించి కంపోస్ట్ తయారీ వివరాలను ఆరా తీశారు. డంపింగ్ యార్డుకు కావాల్సిన యంత్రాలు, పరికరాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

**రైతు బజార్ లోనే విక్రయాలు చేయాలి**

సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ లో చికెన్, మటన్, చేపలు, కూరగాయల విక్రయాలు పూర్తి స్థాయిలో ఇక్కడే చేసేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కూరగాయల షెడ్ ను పరిశీలించారు. స్లాటర్ హౌస్ నిర్మించి, చికెన్, మటన్, చేపలు విక్రయాల పూర్తి స్థాయిలో చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప , సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీపీహెచ్ఓ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ పై అగవగాహన కార్యక్రమం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ని విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ పై సిరిసిల్ల ఫైర్ ఆఫీసర్ నరేందర్ బుధవారం అవగాహన కార్యక్రమ నిర్వహించారు . ఫైర్ ఆక్సిడెంట్ అయినప్పుడు ఎలా మనం సేవ్ చేసుకోవాలి ఇతరులను ఎలా రక్షి ంచాలి ఫైర్ ఇంజన్ యొక్క ప్రావ ఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనుకోకుండా ఏదైనా ఫైర్ ఆక్సిడెంట్ ఇంట్లో లో, స్కూల్లో , పరిసరాలలో జరిగినట్టయితే 101 కు కాల్



చేయాలని తెలియజేశారు . ఫైర్ ఇంజన్ ఎలా మంటలను ఆర్పుతుందో విన్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజు రెడ్డి, విద్యార్థులు విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## టాస్క్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని టాస్క్ రీజినల్ సెంటర్ జిల్లా ఇంచార్జీ గూడూరి నిశాంత్ కుమార్ ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో డిగ్రీ పాసైన అభ్యర్థులు నవంబర్ 17 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు .రాజన్న సిరిసిల్ల జిల్లాలో!! గ్రంథాలయ కార్యాలయం లో ని టాస్క్ (తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. !!జావా వెబ్ డెవలప్మెంట్ పైథాన్ సి , హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టీ, బ్యాంకు కోచింగ్, ఆప్టిట్యూడ్ , రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని తెలిపారు.ఇతర వివరాలకు 9573420718, 7075522671 నెంబర్ ను సంప్రదించాలన్నారు. టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని , నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## టాలెంట్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థిని

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :



ఫౌండేషన్ వారు నిర్వహించిన గణిత టాలెంట్ పరీక్షలో మండల ములోని రేపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని బొడ్డు వర్షిణి తమ సత్తా నిరూపించింది.గణిత టాలెంట్ 2025 పరీక్షల్లో తెలంగాణ రాష్ట్రములో ప్రథమ స్థానం,మూడు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన పోటీలో తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రేవతి బుధవారం పేర్కొన్నారు.సత్తా చాటిన వర్షిణికి పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,బొడ్డు రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు అశ్విత్ ఎంపిక

కమలాపూర్, ప్రభాత వార్త:



జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ కమలాపూర్ కు చెందిన విద్యార్థిని బండి అశ్విత్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పూర్వ వరంగల్ జిల్లాలో జరిగిన ఎస్జిఎఫ్ క్రీడలలో జావెలిన్ త్రో ఈవెంట్లో పాల్గొని మొదటి స్థానాన్ని గెలుచుకున్నారు. ఆమె 38.40 మీటర్లు జావెలిన్ విసిరి అగ్రస్థానాన్ని దక్కించుకోని ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వనజ, ఆర్‌యుపి, రాష్ట్ర అధ్యక్షురాలు ఎండి. అబ్దుల్లా, అధ్యాపకులు అశ్విత్ యొక్క అద్భుతమైన విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అశ్విత్ యొక్క అద్భుతమైన ప్రదర్శన ఆమె కృషి, అంకితభావం, అథ్లెటిక్ నైపుణ్యానికి నిదర్శనం. ఆమె రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం. భవిష్యత్తులో కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మరింత కీర్తిని తేవాలని ఆకాంక్షిస్తున్నారు.

## సదరం సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మేకల యాదన్న యాదవ్

మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త

ఈ నెల 17న నల్గొండ జిల్లా కేంద్రం నాగార్జున కళాశాలలో జరగనున్న యాదవ సదరం సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమ్మేళనం నిర్వహకులు యాదవ బలగం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్, కార్యనిర్వాహకులు దొంగరి శివ కుమార్ యాదవ్ లు కోరారు.కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, దార మల్లేష్ యాదవ్, చిర్ర మల్లయ్య యాదవ్,గంగుల బిక్షం యాదవ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలం లోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన మూడు రోజుల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగిసినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.మూడు రోజులు మండలంలోని గణిత,సామాన్య శాస్త్ర విషయములకు సంబందించిన స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ఏ బుక్ ఆన్ డిజిటల్ లర్నింగ్ పై శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




మండలములోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాల బాలికల జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు ముగిసాయి.జిల్లా అసోసియేషన్,ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని ఆధ్యక్షత వహించారు.బాలికల విభాగంలో కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ప్రథమ,రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాల ద్వితీయ బహుమతి సాధించారు.బాలుర విభాగంలో చెక్కపల్లి విద్యార్థులు ప్రథమ,రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందారు.కార్యక్రమం లోవ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్,రవీందర్ రావు, సంపత్ రావు,సాన బాబు,సంతోష్,మామిడి శ్రీను,నరేష్,మదన్ పాల్గొన్నారు.

## సెలవులో సీనియర్ అసిస్టెంట్

-- ఇబ్బందుల్లో ప్రజలు...

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్ సెలవులో వెళ్ల డంతో తీవ్ర ఇ బ్బందులు ఎదు ర్కొంటున్నారని మండల ప్రజలు అంటున్నారు. రైతులు, ప్రజలు తమ తమ అవసరాలైన చిన్న, సన్న కారు రైతు ధృవీకరణ పత్రం, భూములకు విచారణలో నివేదిక తయారు చేయడంతో పాటు మరికొన్ని నివేదికలు తయారు చేయడం సీనియర్ అసిస్టెంట్ పాత్ర ఎంతో ముఖ్యమైనప్పటికి, గత 15 రోజులుగా సెలవులో వెళ్ళడంతో రైతులకు ఆయనతో అవసరం ఉండడంతో దీనిపై నెల రోజుల క్రితం దరఖాస్తుకున్న వారు పనులు ఆలస్యం కావడంతో తహశీల్దార్ ను కలవగా ఆయన వచ్చే వరకు ఎవ్వరు ఎలాంటి నివేదికలు తయారు చేయలేరని చెప్పడంతో పనులు కాకుండా నిలిచి పోవడంతో ప్రభుత్వ రుణాలకు, రైతు బంధు లాంటి పథకాలకు దూరం అయ్యే అవకాశమున్నందున జిల్లా జాయింట్ కలెక్టర్ ను అదనపు సీనియర్ అసిస్టెంట్ ను నియమించాలని కోరుతున్నారు. దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ కు డిప్యుటేషన్ పై సీనియర్ అసిస్టెంట్ ను పంపించాలని కోరినట్లు మండల తహశీల్దార్ అనుపమ రావు తెలిపారు.

# ధాన్యం కొనుగోలుపై కీలక నిర్ణయం



రంగు మారిన ధాన్యం కొనుగోలు చేయాలి

తప్పుతాలు పేరుతో కోతలు అసలు వద్దు

కొనుగోళ్లపై ఎమ్మెల్యే సత్యం దృష్టి

జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ సమక్షంలో రైస్ మిల్లర్లకు ఆదేశాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



చొప్పదండి నియోజ కవర్గంలోని రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమం సమర్థ వంతంగా సాగాలని ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం సూచించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సమక్షంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి కొండగట్టు జేఎన్టీయూ కళాశాలలో జిల్లా రైస్ మిల్లర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో బుధవారం రోజున ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు చెమటోడ్చి పండించిన ధాన్యం అమ్ముకునే దశలో ఇబ్బందులు పడకూడదు. రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొనుగోలు చేయాలి. తప్పుతాలు పేరుతో కృత్రిమంగా కోతలు వేయడం పూర్తిగా మానుకోవాలి అని స్పష్టం చేశారు. అలాగే ధాన్యం తూకాలు, రవాణా ప్రక్రియలో పారదర్శకత కచ్చితంగా ఉండాలని, రైతుల ధాన్యం ఎక్కడా నిల్వ ఉండకూడదని అధికారులకు సూచించారు. ప్రతి ధాన్య గింజ రైతు శ్రమకు ప్రతీక. రైతు నష్టపోకుండా ఉండటం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు. రైతు శ్రమే మన ఆహార భద్రతకు ఆధారం. రైతు సంతోషంగా ఉన్నప్పుడు రాష్ట్రం బలంగా ఉంటుంది. ధాన్యం కొనుగోలులో ఏ చిన్న అవినీతి జరిగినా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిర్ణయాల ప్రకారం ముందుకు రావాలి. తక్షణ చెల్లింపులు, సమయపాలనపై అధికారులు కఠినంగా పర్యవేక్షిస్తారని అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొని తమ సమస్యలు, సూచనలు వెల్లడించారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశం రైతుల సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న సానుకూల చర్యలలో ఒకటిగా జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల వర్షాభావం, తేమతో రంగు మారిన ధాన్యంపై మిల్లర్లు తటపటాయిస్తుండగా, ఎమ్మెల్యే సత్యం జోక్యం రైతులకు ఊరటనిచ్చేలా మారింది.

# జగిత్యాల వార్త

## మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చెయ్యాలని ఎమ్మెల్యేకి వినతి

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన 42 కుటుంబాలు గత కొన్ని సంవత్సరాల నుండి నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఈ సమస్యకు పరిష్కారం చూపవలసిందిగా భూపతిపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు సమాజ సేవకులు ఆర్ఎంపీ డాక్టర్ నలువల రాము ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది . దీనికి ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి త్వరలో ఈ నీటి సమస్యకు పరిష్కారం చూపుతానని వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 42 కుటుంబాల సంబంధించిన ప్రజలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని సన్మానించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కర్పుజా రవీందర్ ని వారి కార్యవర్గ సభ్యులైన ప్రధాన కార్యదర్శి కొలివల రవీందర్ ఫైనాన్స్ సెక్రటరీ గుండేటి గంగాధర్ అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్ రావు లను మరియు కార్యవర్గ సభ్యులను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సంద ర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లా గంగ రాజం కరబూజ రవీందర్ మాట్లాడుతూ భారత్ సురక్ష సమితి చేస్తున్న సేవలను కొనియాడారు తాము కూడా సమాజ సేవలో భాగస్వాములమవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల్ సిటీ కేబుల్ అధినేత టీవీ సూర్యం తపస్ జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వీరితోపాటు సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు చిట్ల గంగాధర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మీ భారత్ సురక్ష సమితి నాయకులు కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు మాజీ కౌన్సిలర్ బండారు మల్లికార్జున్ కొత్తకొండ బాలన్న గాదాసు భూమన్న అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ శమీయుద్దీన్ కురిషిద్ అలీ నరేందుల శ్రీనివాస్ ఎడమల వెంకటరెడ్డి బొందుకూరి శ్రీనివాస్ పుప్పాల సత్యనారాయణ గణపతి నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## పిడుగు తాకి గాయపడిన విద్యార్థికి మంత్రి మానవతా సహాయం

వైద్యానికి సుమారు 18 లక్షల ఖర్చు పూర్తిగా కోరుకున్న బాలుడు

డబ్బులు కాదు విద్యార్థి ప్రాణం ముఖ్యం

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు ఎస్సీ బాలుర వసతిగృహంపై గత సెప్టెంబర్‌లో పిడుగు పడటంతో విద్యార్థి బొల్లె హిమేష్ చంద్ర (8వ తరగతి) తీవ్రంగా గాయపడ్డ విద్యార్థి హైదరాబాద్ యశోద ఆసుపత్రి లో చికిత్స పొంది కోలుకొని ఇంటికి చేరుకున్నాడు.టెర్రస్‌పై ఆరేసిన దుస్తులు తీసుకురావడానికి వెళ్లిన హిమేష్ పై ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పిడుగు పడింది. క్షణాల్లోనే మంటలు వ్యాపించి, అతని చేతులు, వెన్ను తీవ్రంగా కాలిపోయాయి.

### అప్రమత్తతో వెంటనే స్పందించిన సిబ్బంది

వసతిగృహ సిబ్బంది వెంటనే బాలుణ్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి, ఆపై పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు.పిడుగు ప్రభావంతో భవనం పైకప్పు, గోడలు పగిలిపోయాయి. స్లాబ్ పెచ్చు లూడి మంచాలపై పడగా, ఆ సమయంలో విద్యార్థులు బయట ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది.మొదట ట్రాన్స్‌ఫార్మర్ పేలిందని భావించిన అధికారులు, విద్యుత్ శాఖ ఏఈడీ జవహర్‌లాల్ నాయక్ పరిశీలనలో భవనంపై నేరుగా పిడుగు పడినట్లు తేలింది.

### చలించిన మంత్రి అడ్లూరి

!వెంటనే అధికారులకు ఆదేశాలుఈ ఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. తీవ్ర గాయాలైన పాలైన విద్యార్థి పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాదాపు 5 సార్లు స్వయంగా తన సిబ్బందిని వెంటబెట్టుకొని ఆస్పత్రి సంబందించి వైద్యులంటిస్తున్న చికిత్సను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించేలా ఎప్పటికప్పుడు ఆయన వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు

### జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి ఆదేశిస్తూ

విద్యార్థికి అత్యుత్తమ వైద్యం అందించండి. ఎంత ఖర్చైనా సరే, పిల్లవాడి ప్రాణం ముఖ్యం" అని స్పష్టంగా చెప్పారు.దీంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, హిమష్‌కు ప్రత్యేక వైద్యం అందేలా యశోద ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు నెలరోజులపాటు చికిత్స అందించి, ప్లాస్టిక్ సర్జరీ చేశారు. చికిత్స ఖర్చు దాదాపు రూ 18 లక్షలు కావడంతో, సాధారణ కుటుంబం భరించలేని స్థితి ఏర్పడింది. విషయం తెలిసిన మంత్రి అడ్లూరి మానవతా దృక్కోణంతో నిర్ణయం తీసుకున్నారు.

### బాలుడి ప్రాణం కంటే డబ్బు ముఖ్యం కాదు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మొత్తం వైద్య ఖర్చును సంక్షేమ శాఖ (ఎస్ సి డి డి) నిధుల నుండి చెల్లించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఎస్ సి డి డి కమిషనర్ క్షి తిజ యశోద ఆసుపత్రికి చెల్లించాల్సిన బిల్లును చెక్కు రూపంలో అందజేశారు.

### కన్నీటి పర్యంతుడైన తండ్రి

హిమేష్ చంద్ర స్వగ్రామం మల్యాల మండలంలోని మద్దుట్ గ్రామం. అతని తండ్రి బొల్లె శ్రీనివాస్, ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో కూలీగా పనిచేస్తున్నారు.కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వార్త విన్న ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు.మంత్రిగారి చొరవతో కుమారుడు కోలుకున్నాడని తెలుసుకున్న తండ్రి భావోద్వేగంతో మాట్లాడుతూ... "నా బిడ్డ ప్రాణం నిలబెట్టింది ప్రభుత్వం.అడ్లూరి లక్ష్మణ్ చూపిన దయ, మానవతా గుణం మా కుటుంబం ఎప్పటికీ మరచిపోలేదు."

### ప్రాణం నిలబెట్టిన మానవతా సహాయం

యశోద ఆసుపత్రిలో నెలరోజుల చికిత్స అనంతరం హిమేష్ చంద్ర పూర్తిగా కోలుకొని ఇంటికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉంది.ఒక చిన్నారి ప్రాణాన్ని రక్షి ంచడంలో మంత్రి అడ్లూరి చూపిన మానవతా స్పందన, దయా హృదయం జగిత్యాల ప్రజల హృదయాలను తాకింది.ప్రజల మధ్య ఇప్పుడు ఒకే మాట వినిపిస్తోంది...మానవత్వమే అసలైన గొప్పతనం.అది చూపించారు అడ్లూరి లక్ష్మణ్‌అని ఈ సంఘటన, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.

# విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయండి

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ బుధవారం జిల్లాలోని కొడిమ్యాల మండల కేంద్రం గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా పరిశీలించారు. కళాశాల పరిసరాల పరిశుభ్రత, మరమ్మత్తు పనులు, అడ్మిషన్ రికార్డులు, విద్యార్థులు, అధ్యాపకుల హాజరు పట్టికలు, సిలబస్ పూర్తి స్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బి. నారాయణ మాట్లాడుతూ అధ్యాపకులు సిలబస్, ప్రాక్టికల్స్‌ను సకాలంలో పూర్తి చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులు దరూ ఉత్తీర్ణత సాధించేలా వారిని వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. బోర్డు నియమ నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. వేణు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

◆ఆర్బీఐ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

◆కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:






ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలనీ, కచ్చితంగా ఆర్బిఐ నిబంధనలు పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి సెప్టెంబర్ 2025 నెల వరకు రూ. 7821.19 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు.అందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 3239.73 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1761.41 కోట్లు, విద్యా రుణాలకు రూ. 9.70 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ. 99.89 కోట్లు మహిళా సంఘాలకు రూ.614.36 కోట్లు మరియు ఇతర రంగాలకు సంబంధించి రూ.2096.10 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.09.2025 వరకు 58.22 శాతం పూర్తయిందన్నారు. పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వనిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను, పీఎంఈజీపి పీఎం విశ్వకర్మ యోజన పథకాలకు సంబంధించి దరఖాస్తులను సత్వరం క్లియర్ చేసి పరిష్కరించాలని బ్యాంకర్లకి సూచించారు.భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా 01.10. 2025 నుండి 31.12.2025 వరకు "మీ డబ్బు మీ హక్కు" అనే శీర్షికతో ఆర్థిక రంగంలో క్లైమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం జిల్లా స్థాయి ప్రచారం జరుగుతున్నదని తెలియజేసారు. పౌరులు తమ క్లైమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, డివిడెంట్లు మ్యూచువల్ ఫండ్లు, బీమా ఆదాయాలు మొదలైన వాటిని క్లైమ్ చేసుకోవడానికి వీలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తులకు హక్కుదారులు అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులను లేదా ఇతర సంస్థలను సంప్రదించి నిధులను తిరిగి పొందాలని,ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు వారి వివరాలను తెలుసుకోవటానికి గూగుల్లో (యుడిజిఏఎం) పోర్టల్లో పేరు రిజిస్టర్ చేసుకొని వివరాలతో అకౌంట్ ఉన్నదో లేదో కూడా చూసుకోవచ్చు అని వివరించారు.ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకొని పాత ఖాతాలో మరిచిపోయిన అమోంట్లను తీసుకోవచ్చని సూచించారు. జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు వారి ఖాతాలు ని ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకు వాళ్ళకు యిచ్చి రి కేవైసి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎల్డిఎం ఆంజనేయులు జెడ్పి సీఈవో శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీధర్, ఆర్.బి.ఐ అధికారి శ్రీనివాస్ నాబార్డ్ డిడిఎం జయే ప్రకాష్ ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్ టీజీబీ ఆర్ ఎం బాల నాగు, కెడీసీసీబీ సీఈవో, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డిఎఓ , జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎమ్ , డిడబ్ల్యూఓ సరస్వతి పిడి మెప్మా సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**10వ తరగతి విద్యార్థులు కృతజ్ఞతలు**

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో గ్రామ పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఉప్పు సాయి నితీష్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి ప్రభు త్వ పాఠశాల పదొవ తరగతి విద్యార్థులు పాలాభిషేకం చేపట్టారు. కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం కానుకగా పదొవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ తో పాటు, పరీక్ష ఫీజు చెల్లించినందుకు విద్యార్థులు బండి సంజయ్ చిత్రప టానికి పాలాభిషేకం చేపట్టి, రుణపడి ఉంటామంటు కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మానకొండూర్ మండల అధ్య క్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటికే మోడీ గిఫ్ట్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యా ర్థుల కు ఉచితంగా సైకిల్ పంపిణీ చేయడమే కాకుండా వారికి పరీక్ష ఫీజు చెల్లిం చడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించి విద్యా ర్థుల, వారి తల్లిదండ్రుల మనసు గెలుచుకున్నారని కొనియాడారు.ఈ కార్య క్రమంలో బండారి హరీష్, కట్కూరి రాజిరెడ్డి, రాపాక అశోక్, గుండేటి సం పత్, బొంకురి అజయ్, రమేష్, రాజయ్య, 10వ తరగతి విద్యార్థులు చుక్క రిత్విక్, కాల్వ రామ్ చరణ్, కాల్వ సాయి చరణ్, కొట్టే అజయ్, అక్షయ్ పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌ను సద్వినియోగపర్చుకోండి

**సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్ సాయి కృష్ణ**

చిగురుమామిడి, ప్రభాత వార్త:



ఈ నెల 15వ తేదీ వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను చిగురు మామిడి మండల ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని చిగురుమామిడి సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్ సాయి కృష్ణ బుధవారం విలేకరుల సమావేశం లో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్టపర కేసులు నమోదు కాబడిన వారు పంతాలు, పట్టింపులకు పోకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరం కొద్దో ఆవేశం కొద్దో పెట్టుకున్న కేసులను ఇట్టి లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అదాలత్‌లో పాత కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్యాభర్తల పంచాయితీలు, బ్యాంకు రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు, కొట్లాటలు, రోడ్డు ప్రమాదాల కేసులు, పేకాట, ఎక్సైజ్ కేసులు, దొంగతనం కేసులు కూడా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చన్నారు. కాబట్టి పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కోసం రాజీ మార్గం ఉత్తమమైనదని, సమస్యలు పరిష్కారాల దిశగా ఆలోచన చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు చిగురుమామిడి పోలీస్ శాఖను సంప్రదించాలని, అదాలత్ లో కచ్చితంగా కేసులు వాపస్ తీసుకోవాలని ఎవరు బలవంతం చేయరని కేవలం అదాలత్ పై అవగాహన కోసం మాత్రమే తెలియచేయడం జరుగుతుందని, పూర్తిగా వారి వారి ఇష్ట ప్రకారం మాత్రమే ఈ ప్రక్రియ జరుగుతుందని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# కరీంనగర్ వార్త

## భగవతిలో ఫ్యాన్సీ కార్నివల్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



భగవతి హైస్కూల్‌లో "ఫ్యాన్సీ కార్నివల్" (థీమ్ ఆధారిత ఫ్యాన్సీ డ్రెస్ షో)ను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీ నుండి 2వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని పాఠశాలల ఛైర్మన్ బి. రమణ రావు,డైరెక్టర్ బి. విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.పిల్లలు భారత సైన్యం,నేవీ, వివిధ భారతీయ రాష్ట్రాల సాంస్కృతిక వేషధారణలో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా దేశభక్తిని ప్రతిబింబించే"ఆపరేషన్ సిందూర్" ప్రదర్శన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది.విద్యార్థుల సృజనాత్మకత, ధైర్యం, దేశప్రేమను వెలుగులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఛైర్మన్ రమణరావు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా ఖేల్ ఉత్సవ్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని,వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి "ఖేల్ ఉత్సవ్" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో శిక్షణ ఇప్పించాలనీ,నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక శిక్షణలో ఇచ్చినటువంటి ప్రోత్సాహాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. ప్రాథమికంగా పాఠశాల స్థాయిలో నిర్వహించి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బాలల దినోత్సవాన్ని బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. ఉత్సవాలలో భాగంగా ఫుట్బాల్, బాస్కెట్ బాల్, త్రో బాల్, నెట్బాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర క్రీడలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




నగరంలోని త్రీ టౌన్ పరిధిలో గత కొద్దిరోజులుగా వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. సెల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు సిఈ ఐ ఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేసిన తర్వాత ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. 20 మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారికి ఏసిపి వెంకటస్వామి చేతుల మీదుగా పోగొట్టుకున్నవారికి అందచేశారు. రికవరీలో పాల్గొన్న సిబ్బంది అభినవ్, సాయి, నేత్రలను ఏసిపి అభినందించారు.

# పిఆర్సీ వెంటనే అమలు ప్రకటించాలి

### టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు రాజమల్లు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పిఆర్సీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) సీనియర్ నాయకులు కోల రాజమల్లు అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమానికి విశేష కృషి చేసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్యానికి తీరని లోటుగా అభివర్ణిస్తూ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలు తిరుగుతూ ఉపాధ్యాయుల సమస్యలు సేకరించడం జరగిందన్నారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు ప్రకటించడంతో పాటు నాణ్యమైన మెరుగైన పిఆర్సీని వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ రంగ సమస్యలైన జిపిఎఫ్ పెండింగ్ నిధులు, సరెండర్ లీవ్స్ నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాలైన పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఉపాధ్యాయులను విద్యకు దూరం చేసే కార్యక్రమాలను ప్రక్కన



పెట్టాలని ఉపాధ్యాయులు విద్యబోధనకే అంకితమయ్యే విధంగా అవకావం ఉండాలని, పర్యవేక్షణ పేరుతోనే ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచే విదంగా విదానాలు రూపకల్పన మానుకోవాలని వారు సూచించారు. అంతకుముందు జమ్మికుంట మండల తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో మండల ప్రదాన కార్యదర్శిగా పాక కుమరస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు పేరు అవినష్, పంజాల కృష్ణమూర్తి, కొడిగూటి తిరుపతి, మండల అధ్యక్షులు కొండపాక తిరుపతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు ఉత్పత్తిదారుల సర్వసభ్య సమావేశం

### రైతులు ఎఫ్‌పిఓలో ప్రస్తుతం ఉన్న బిజెనెస్‌తో లాభాలు పొందాలి.. ఎడిఏ సునీత



**జమ్మికుంటప్రూజురాబాద్, ప్రభాతవార్త:** రైతులు ఎఫ్‌పిఓలో ఇన్‌పుట్ బిజెనెస్‌తో పాటు ఔట్‌పుట్ బిజినెస్ చేసి లాభాలు పొందాలని హుజురాబాద్ వ్యవసాయ సంచాలకులు సునీత అన్నారు. బుధవారం జమ్మికుంట రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహాకార సంఘం రెండోవ వార్షిక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎడిఎ సునీత, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, జిఎన్‌ఎస్ఎస్-కెవికె ప్రధాన కార్యదర్శి పరిపాటి విజయ్‌గోపాల్‌రెడ్డి, రైతు ప్రగతి చైర్మన్ సంద మహేందర్‌లు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పిఓ)కు ఉన్న అవకాశాల గురించి రైతులందరికి వివరంగా తెలిపారు. రానున్న రోజుల్లో సభ్యత్వం పొందిన ప్రతి రైతుకు స్మార్ట్‌కార్డు ద్వారా ఎఫ్‌పిఓలో ఇన్‌పుట్ అందించాలని డిజిటల్ మార్కెటింగ్ చేసి లాభాలు పొందాలని, సంస్థ అభివృద్ధిలో సంఘ సభ్యులందూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఎఫ్‌పిఓలో ప్రస్తుతం ఉన్న ఇన్‌పుట్ బిజినెస్‌తో పాటు ఔట్‌పుట్ బిజినెస్ చేసి లాభాలు పొందాలని, రైతులకు ఎలాంటి సలహాలు, సూచనలు కావాలన్న సంప్రదించవచ్చని ఎడిఎ సునీత సూచించారు. ఎఫ్‌పివోకి రబీ సీజన్‌లో ఫర్టిలైజర్ రైతులందరికి అందేలా ఏర్పాటు చేస్తామన్నారు. సంఘ సభ్యులు ఇన్‌పుట్ బిజినెస్ మన సంఘంలోనే చేయాలని తక్కువ ధరలకు ఇన్‌పుట్ అందిస్తామని రైతు ప్రగతి చైర్మన్ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎన్ వెంకటేశ్వర్‌రావు, కార్య నిర్వాహణధికారి సాగర్‌లతో పాటు పలువురు డెరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఆకస్మిక తనిఖీ

### బోర్నపల్లి పాఠశాల వంటశాలల్లో తీవ్ర అపరిశుభ్రతపై ఆగ్రహం

### స్పాట్‌లోనే క్లీనింగ్ చేయించిన కమిషనర్





**జమ్మికుంటప్రూజురాబాద్, ప్రభాత వార్త:** ప్రభుత్వ సేవల్లో తన చురుకుదనం, పారదర్శకతతో ఇప్పటికే ఉత్తమ కమిషనర్‌గా ప్రశంసలు అందుకున్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ఇటీవల జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ సమ్మయ్య అప్రమత్తమయ్యారు.

**-- అపరిశుభ్రతపై ఆగ్రహం, కఠిన హెచ్చరికలు...**

బుధవారం ఆయన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి ప్రాథమిక, సెకండరీ పాఠశాలల వంటశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా వంటశాలల్లో నెలకొన్న తీవ్ర అపరిశుభ్రతను చూసి కమిషనర్ సమ్మయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కలుషిత ఆహారం వలన విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఆయన అప్పటికప్పుడే కీలక నిర్ణయం తీసుకున్నారు. " వంటశాలలను ప్రతిరోజు నీట్‌గా ఉంచాలని, విద్యార్థులకు పెట్టే భోజనం అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యంతో రాజీ పడటానికి వీల్లేదు " అని వంట సిబ్బందికి ఆయన కఠినంగా సూచించారు.

**-- స్పాట్‌లోనే మున్సిపల్ సిబ్బందితో క్లీనింగ్...**

కమిషనర్ సమ్మయ్య కేవలం ఆదేశాలు ఇచ్చి ఊరుకోకుండా సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకున్నారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిని రప్పించి, వారి పర్యవేక్షణలో ఆయా వంటశాలలను పూర్తిగా శుభ్రం చేయించారు. వంటలు చేసే మహిళలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని మాత్రమే అందించాలని ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు చేయని సిబ్బందిపై భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ స్వయంగా దగ్గరుండి క్లీనింగ్ చేయించడం పట్ల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు

# పరిసరాల పరిశుభ్రత పై అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో పొలాస వ్యవసాయం విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ లో భాగంగా 3వ రోజు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని విధుల్లో తిరుగుతూ ప్లాస్టిక్, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛమైన గ్రామం అనే ప్లాకార్డ్ లతో ఇంటింటికి తిరుగుతూ అవగాహన చేపట్టి చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో పొలాస కళాశాల ప్రొపెసర్స్ రత్నాకర్, అర్చన, గ్రామ సెక్రటరీ నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక అధికారుల విచారణ..

### పూర్తి నివేదిక కమీషనర్‌కు అందజేస్తాం..



**జమ్మికుంటప్రూజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గత కొంత కాలం క్రితం లెక్చరర్ల మధ్య తలెత్తిన సమస్యలు, విద్యార్థుల పట్ల లెక్చరర్లు ప్రవర్తిస్తున్న తీరును నిరసిస్తూ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బోర్డు అధికారులు విచారణ చేపట్టారు. కళాశాలలో ఉన్న లెక్చరర్, విద్యార్థులకు ఫీజు కట్టనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వారు ఫిర్యాదు చేయడంతో ప్రబుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అంశాలను కమీషనర్ అధేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ రమణరావు విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విచారణ చేపట్టిన అధికారులు మాట్లాడుతూ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లతో విడివిడిగా మాట్లాడడంతో పాటు పూర్తి సమాచారాన్ని రికార్డు చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా విద్యార్థులు కళాశాలలకు సరిగి వస్తున్నారా..? అనే అంశాలను పరిగణలోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు. కళాశాలలో నెలకొన్ని సమస్యలను విద్యార్థులు, లెక్చరర్లు ఇచ్చిన సమాచారం మేరకు తుది నివేదికను తయారు చేసి కమీషనర్ దృష్టికి తీసుకెళ్లనట్లు వారు పేర్కొన్నారు. ఈ విచారణలో డిఐఈ ఓ గంగాధర్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సెలవులో సీనియర్ అసిస్టెంట్

### -- ఇబ్బందుల్లో ప్రజలు...



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్ సెలవులో వెళ్ళడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల ప్రజలు అంటున్నారు. రైతులు, ప్రజలు తమ తమ అవసరాలైన చిన్న, సన్న కారు రైతు ధృవీకరణ పత్రం, భూములకు విచారణలో నివేదిక తయారు చేయడంతో పాటు మరికొన్ని నివేదికలు తయారు చేయడం సీనియర్ అసిస్టెంట్ పాత్ర ఎంతో ముఖ్యమైనప్పటికి, గత 15 రోజులుగా సెలవులో వెళ్ళడంతో రైతులకు ఆయనతో అవసరం ఉండడంతో దీనిపై నెల రోజుల క్రితం దరఖాస్తుకున్న వారు పనులు ఆలస్యం కావడంతో తహశీల్ధార్ ను కలవగా ఆయన వచ్చే వరకు ఎవ్వరు ఎలాంటి నివేదికలు తయారు చేయలేరని చెప్పడంతో పనులు కాకుండా నిలిచి పోవడంతో ప్రభుత్వ రుణాలకు, రైతు బంధు లాంటి పథకాలకు దూరం అయ్యే అవకాశమున్నందున జిల్లా జాయింట్ కలెక్టర్ ను అదనపు సీనియర్ అసిస్టెంట్ ను నియమించాలని కోరుతున్నారు. దీనిపై జిల్లా జాయింట్ కలెక్టర్ కు డిప్యుటేషన్ పై సీనియర్ అసిస్టెంట్ ను పంపించాలని కోరినట్లు మండల తహశీల్ధార్ అనుపమ రావు తెలిపారు.

# మైసమ్మ గుళ్ల కూల్చివేతపై కోరుకంటి చందర్ ఆగ్రహం



### తగిన మూల్యం చెల్లించాల్సిందే !

గోదావరి ఖని, ప్రభాత వార్త:

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మైసమ్మ దేవాలయాలను కూల్చివేసిన ఘటనపై ప్రజల ఆగ్రహం ఉధృతమవుతోంది. ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఈ ఘటనకు పాల్పడిన విధ్వంసకులకు తగిన మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "అధికారంలో ఉన్నవారికి ఇష్టం వచ్చినట్టుగా దేవాలయాలను కూల్చేస్తే చూస్తూ ఊరుకోం" అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాదేశిక పరిధిలో గత వారం రోజుల క్రితం 46 మైసమ్మ, వేల్పులమ్మ దేవాలయాలను కూల్చివేశారని, ఇది హిందువుల ఆరాధనా సంప్రదాయాలను అవమానపరిచే చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అమ్మవారి పట్ల ఉన్న భక్తి భావం ఎంతో గాఢమని, ఆ దేవాలయాలను కూల్చడం ప్రజాస్వామ్యానికి సవాలుగా ఉందని ఆయన అన్నారు. "రామగుండంలో ప్రజాస్వామ్యం ఉందా?" అని ప్రశ్నించారు. గుళ్ల కూల్చివేతలతో భక్తుల మనసుల్లో బాధ, ఆవేదన కలిగిందని వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ పార్టీకి ఈ గుళ్లతో ఎలాంటి సంబంధం లేదని చెబుతూనే, ఇప్పుడు తిరిగి గుళ్ల నిర్మాణం మొదలుపెడుతున్నారు. అసలిదంతా ఎవరి ఇష్టం మీ?" అని కోరుకంటి ప్రశ్నించారు. "పారిశ్రామిక ప్రాంతాన్ని ఏం చేయాలనుకుంటున్నారు? మాట్లాడితే కేసులు వేస్తున్నారు, ఎదురు తిరిగితే దాడులు చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతేనా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణా మరియు మున్సిపల్ అధికారుల పాత్ర పట్ల ఆయన ప్రశ్నిస్తూ, "గుళ్ల కూల్చి వారం అయినా చర్యలు ఏవీ లేవు. పోలీసు, ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ఎమ్మెల్యే ఈ ఘటనకు పూర్తి బాధ్యత తీసుకోవాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "లేకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తాం" అని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, బోడ్డు రవీందర్, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, మేడి సదానందం, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి, వెంకట స్వామి, కోడి రామకృష్ణ, చింటూ కుమార్ నాయక్, అవునూరి వెంకటేష్, బచ్చల రాములు, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అందెశ్రీ కీ ఘనంగా నివాళులర్పించిన కళాకారులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర గీతాన్ని రచించిన రచయిత కవి కళాకారులు అందశ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని కళాకారుల బృందం అన్నారు మండల కేంద్రంలో బుధవారం ఆయన చిత్రపటానికి కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు అందెశ్రీ కుటుంబాన్ని అన్ని రకాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, సన్నాయి టెంకం చంద్రమోళి, ఎండి రజాక్, పాల శంకర్, బర్ల తిరుపతి, పాల రాములు, సింగర వేణి సదానందం, బి బ్రహ్మన్న, మంథని లక్ష్మయ్య, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే టోర్నమెంట్‌లో కృష్ణవేణి విద్యార్థుల మెరుపు ప్రదర్శన

### బంగారు, రజత, కాంస్య పతకాలతో గోదావరిఖని విద్యార్థుల ఘనత

గోదావరిఖని ,ప్రభాతవార్త:





గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్‌లో గోదావరిఖని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన ఈ విద్యార్థులు పలు పతకాలను సొంతం చేసుకొని పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు అని ప్రిన్సిపాల్ తెలిపారు. సీనియర్ బాలుర బ్రౌన్ బెల్ట్ విభాగంలో టీ. జయసాయి చరణ్ స్పరింగ్ , కాటా విభాగాల్లో బంగారు పతకం గెల్చుకున్నారు. గ్రీన్ బెల్ట్ విభాగంలో టీ. సాయి వైష్ణవి స్పరింగ్‌లో బంగారు, కాటాలో రజత పతకం సాధించారు. వైట్ బెల్ట్ విభాగంలో సాయి రోషన్ కాటాలో బంగారు, స్పరింగ్‌లో కాంస్య పతకాలు గెలుచుకున్నారు. సన్విత్ కాటాలో రజత, స్పరింగ్‌లో కాంస్య పతకం సాధించి ప్రతిభ చూపారు. ఈ ఫలితాలతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. విజేతలకు కరాటే మాస్టర్ పసునూటి చందు, తెలంగాణ చీఫ్ వి. చంద్రశేఖర్ పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల అద్భుత ప్రదర్శనపై స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ మంజుల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయాలు గోదావరిఖని గర్వించదగ్గవిగా నిలిచాయి" అని వారు పేర్కొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త :



కార్మిక, కర్షకుల, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఐ పార్టీ అని, ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో శతాబ్ది ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించి అనంతరం తాండ్ర సదానందం మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ భారత గడ్డపై ఏర్పడిందని, భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో బడుగు బలహీన వర్గాల జీవన విధానం మరింత క్లిష్టతరంగా మారిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో మైనార్టీలు, క్రిస్టియన్లకు రక్షణ లేకుండా పోయిందని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడానికి భారతదేశంలో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. కాబట్టి ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలకు పెద్దపెల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగానే కాకుండా 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కల్లపల్లి నవీన్ కుమార్, చంద్రగిరి ఉదయ్, పేర్క సతీష్, మాచర్ల అంజి, తగరం నరేష్, సురేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్కు ట్రాక్టర్ బహూకరణ

.గోదావరిఖని, ప్రభాత వార్త:

అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ వినతి మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రామగుండం నగర పాలక సంస్థకు రూ 9.40 లక్షల విలువ చేసే స్వరాజ్ ట్రాక్టర్ ను ట్రాలీ తో సహా బహుకరించారు . పెద్దపల్లి లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం అపర్ణా రెడ్డి చేతులమీదుగా ట్రాక్టర్ తాళాలు స్వీకరించారు. సదరు ట్రాక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకుంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ట్రాక్టర్ ను అందజేస్నినదుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య అవసరాలకు ఈ ట్రాక్టర్‌ను ఉపయోగించుకుంటామని ఆమె తెలిపారు.



## 17 లోపు తేమ వచ్చాక ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 !! లోపు వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. రైతులు వరి కోతల తర్వాత మంచిగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పొలం నుండి నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావద్దని కలెక్టర్ కోరారు. 17 లోపు ధాన్యంలో తేమ వచ్చేవరకు ఆర పెట్టుకోవాల్సి ఉంటుందని లేకపోతే ధాన్యం కాంటా ఆలస్యంగా 4 నుంచి 5 రోజుల తర్వాత జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం వేరే రైతులు తీసుకుని వస్తే మీ కంటే వెనుక వచ్చిన ఆరిన వడ్లను కాంట పెట్టడం జరుగుతుందని అన్నారు. మన తర్వాత వచ్చిన వారి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు బాధపడుతూ ఫిర్యాదు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని కలెక్టర్ తెలిపారు. రోజంతా ఆరబెట్టిన ధాన్యం పై రాత్రిపూట ప్లాస్టిక్ కవర్లు కప్పుకోవాలని. లేద రాత్రి పూట ఆరిన ధాన్యం లో మరల తేమ శాతం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. రైతులు ఆరిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే అదే రోజు కాంటా వేసి సంబంధిత మిల్లులకు కూడా ధాన్యాన్ని తరలిస్తారని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది పడకుండా ఉండాలంటే ధాన్యాన్ని ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అమరుడు చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**గోదావరిఖని, ప్రభాత వార్త:భారత** విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట సిద్ధాంతకర్త, అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వర్ధంతి సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు ఈ. నరేష్, ఐ. రాజేశం, ఎం. దుర్గయ్య, జీ. మల్లేశం, ఎం. కొమరయ్య, పి. మొండయ్య, కే. ఎల్లయ్య, ఎస్. ప్రసాద్, కాంపెల్లి మల్లేశం, రేణిగుంట్ల సదానందం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాములకు నిలయంగా మండల విద్యా వనరుల కేంద్రం

### పట్టించుకోని అధికారులు
### కార్యాలయంలోకి నాగుపాములు
### భయపడుతున్న సిబ్బంది



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం పాములకు నిలయంగా మారింది నిత్యం పాములు కనిపించడంతో అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తించాలంటే భయపడి పోతున్నారు నాగు పాములు ఆ కార్యాలయం లోనికి రావడం కుర్చీల పక్కనుండి వెళ్లడంతో భయం గుప్పెట్లో వాళ్లు విధులను నిర్వర్తిస్తున్నారు చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణానికి సమీపంలో ఉన్న ఈ కార్యాలయంలో వాటర్ ట్యాంకు కూడా ఉంది మండల విద్యా వనరుల కేంద్రం చుట్టూ గడ్డి పిచ్చి మొక్కలు మొలవడము ప్రహరి చుట్టూ గోడలకు రంధ్రాలు ఉండడము తో పాముల బెడద ఎక్కువ అయింది గత నాలుగైదు సంవత్సరాల నుండి ఇలాగే పాములు కనిపిస్తున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరం . పాముకాటుకు సిబ్బంది గురికాకముందే అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు చేపట్టి పరిసర ప్రాంతమంతా రంధ్రాలను పూడ్చి సిసి వేయాలని కోరుతున్నారు వెనకవైపు ఉన్న మూత్రశాల వైపు వెళ్లాలంటేనే సిబ్బంది గాని తరచుగా వచ్చేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఈ విద్యా వనరుల కేంద్రంలో మార్పులకు అనుగుణంగా సమావేశాలను నిర్వహిస్తూ ఉంటారు సమావేశానికి వచ్చిన ఉపాధ్యాయులు సైతం మూత్రశాలలను వినియోగించుకోవాలంటే భయపడి పోతున్నారు నిత్యం పాములు తిరుగుతూ ఉండడంతో మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది భయం గుప్పెట్లోనే విధులను నిర్వర్తిస్తున్నారు మండల విద్యాధికారి తన సిబ్బందితో విధులు నిర్వర్తిస్తుండగా కుర్చీ వైపు నుండి నాగుపాము వెళ్లడంతో వాళ్లు భయంతో బయటికి పరుగులు పెట్టారు ఇలాంటి సంఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయి ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి చుట్టూ కార్యాలయం పరిసరాలను పరిశుభ్రం చేసి సీసీ వేయడానికి నిధులు మంజూరు చేయాలని విద్యా వనరుల కేంద్రం సిబ్బంది కోరుతున్నారు

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలి

### దొంగతనాల నివారణకు జాగ్రత్తలు వహించాలి
### ఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** మండలంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీస్ శాఖకు తప్పకుండా సమాచారం అందించాలని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఈ మేరకు దొంగతనం నివారణ కోసం పలు సూచనలు చేశారు అనుమానస్పదంగా కనిపిస్తే తక్షణమే వందనం వరకు సమాచారం అందించాలని లేకుంటే స్థానిక ఉన్న పోలీస్ స్టేషన్లో సమాచారం తప్పకుండా అందించాలని సూచించారు ఇంట్లో విలువైన వస్తువులు ఎక్కువగా ఉంచుకోవద్దని డబ్బు కూడా ఎక్కువగా ఉంచుకోవద్దని తెలిపారు ఈ మధ్యకాలంలో ఎవరూలేని నివాస గృహాలలో దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు తాళం వేసినప్పుడు వారికి సమాచారం అందించాలని అన్నారు నగదును ఆభరణాలను లాకర్లలో భద్రపరుచుకోవాలని తెలిపారు ఊరు వెళ్లేటప్పుడు పోలీస్ శాఖకు సమాచారం అందిస్తే రాత్రి సమయాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తామని అన్నారు అనుమానాస్పదంగా కనిపిస్తున్న వాహనాలను కూడా గుర్తించి సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు

## రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శించడం సరికాదు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



సంపన్న కుటుంబంలో జన్మించిన దేశ రక్షణ కోసం భారత వాయిసేన లో సైనికుడిగా చేరి దేశానికి సేవలందించిన తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని అవినీతి పరుడని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. బుధవారం విలేకరులతో జువ్వాడి మాట్లాడుతూ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఏం ఒరగబెట్టావని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఇతర కేంద్ర మంత్రులను కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు సాధిస్తున్నారని కానీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అధికార పార్టీ ఎంపీగా కేంద్రం నుంచి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యాడని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రులను కానీ కలిసి నియోజకవర్గ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తేవడంలో పూర్తిగా విఫలమై రెచ్చగొట్టే పత్రిక ప్రకటనలతో కాలం గడుపుతున్నాడన్నారు. గతంలో డబ్బు సూట్ కేసులు మోసిన చరిత్ర అరవింద్ దని ఇలాంటివ్యక్తి నిజాయితీ పరుడైన మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే సహించబోమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు.

## మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల రెండు పట్టణాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.37.40 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షి ంచారు. ఎక్కడెక్కడ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. పట్టణాల్లో పనులు వేగంగా పూర్తి చేయాలని, నాణ్యతపై ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు. అమృత్ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న తాగునీటి పైపులైన్ పనులను, డ్రైనేజీ వ్యవస్థ పనులు ఎక్కడివరకు వచ్చాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు సమయా నికి పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణాల అభివృద్ధి, శుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, అధికారులు పాల్గొన్నారు



## కోరుట్ల డిపో నుండి అయ్యప్ప శబరిమల యాత్ర రెండవ బస్ బుకింగ్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ గట్ల ఆనంద్ అయ్యప్ప గురుస్వామి బృందం తో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సు ను బుకింగ్ చేసు కున్నారు. కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ టీ.జి.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో సేవలు చాలా అద్భుతమని, మంచి మెరుగైన డ్రైవర్లు ను ఇస్తామని, మంచి నాణ్యమైన బస్సుల ను అందిస్తామని, శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా, సుఖవంతంగా ఉంటుందన్నారు.. ఇదివరకు శబరి మల యాత్రకు తీసుకువెళ్లిన అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చారని, పుణ్యక్షేత్రాల సందర్శనకు, శబరిమల యాత్రకు బస్సులు బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గట్ల ఆనంద్ గురు స్వామి, బచ్చు శ్రీనివాస్, అల్లే గణేష్, బొమ్మ రాజేశం, మణిదీప్ లు ఆఫీస్ సూపర్డెంట్ గంగారాం, డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, బస్సు పాస్ ఇంచార్జ్ రమేష్ మెకానిక్ పండిత్ లక్ష్మీ నారాయణ లు పాల్గొన్నారు..

## చొప్పదండి వార్త



## ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు బాలికల గురుకుల విద్యార్థులు

మల్యాల , ప్రభాతవార్త



ఇటీవల జగిత్యాల లోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన అండర్17 ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మల్యాల మండలంలో ని తాటి పెల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జరా ఫాతిమా, డిస్కస్ త్రో లో గోల్డ్ మెడల్, షార్ట్ పుట్లో సిల్వర్ మెడల్, మనీషా 3000మీటర్ల లో సిల్వర్ మెడల్, 1500మీటర్లలో సిల్వర్ మెడల్, జాస్మికా 800మీటర్లలో సిల్వర్ మెడల్, అక్షయ డిస్కస్ త్రో లో బ్రాంజ్ మెడల్ సాధించి కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్లో జరిగే. ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు బుధవారం తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మానస తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను శిక్షణను ఇచ్చిన పి. ఈ. టి. మధులిక ను ఉపాధ్యాయులను అభినందించారు,

## ఢిల్లీ బాంబు పేలుళ్ల మృతులకు నివాళులు

మల్యాల, ప్రభాతవార్త



ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుళ్ల కు పాల్పడిన ఉగ్రవాదుల చర్యను నిరసిస్తూ మల్యాల మండల బిజెపి శ్రేణులు స్థానిక అంగడి బజార్ వద్ద బుధవారం రాత్రి ఉగ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, అంతేకాకుండా, ఈ దాడి సంఘటనలో మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు, కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేశం ,రమేష్, వెంకటస్వామి ,ప్రసాద్ ,గౌతమ్, మల్లేశం ,గంగాధర్ ,హరీష్, శ్రీధర్, ఆనందం, కిషన్, రమా ,సందీప్, హర్షవర్ధన్ ,మధు ,రవి ,శంకర్, మల్లేశం, రాములు, రాజు, శ్రీధర్, రాఘవేంద్ర చంద్రశేఖర్ పాల్గొన్నారు,

## కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. కల్లూర్ గ్రామానికి చెందిన పుల్లూరి వెంకటేష్, సర్వరాజ్పూర్ గ్రామానికి చెందిన పి. భూలక్ష్మి సత్యనారాయణ, లక్ష్మిలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు నత్తి రాజ్ కుమార్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## రాజన్న ఆలయంలో దర్శనాల నిలిపివేతపై బిజెపి నాయకుల ఆగ్రహం

### భక్తులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఆరోపణ

వేములవాడ, ప్రభాతవా

వేములవాడ రాజన్న ఆలయాన్ని రాత్రికి రాత్రి ఈ పోలీస్ బందోబస్తు పెట్టి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి దర్శనాలు నిలిపివేయడంపై బీజేపీ నాయకులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారువేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనుల్లో దేవాలయ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని సరైన క్లారిటీ ఇవ్వకుండా, రాత్రికి రాత్రి అధికారులు పోలీస్ బందోబస్తుతో రాజన్న ఆలయాన్ని మూసివేయడం ఏంటని బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ అధికారులను ప్రశ్నించారు దేవాలయం ముందు భాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏడాదికాలంగా దేవాలయ విస్తరణ పై ఎపిసోడ్ నిర్వహిస్తున్నారని, అర్ధరాత్రి పోలీస్ బందోబస్తు పెట్టి రాజన్న ఆలయాన్ని మూసివేయడాన్ని ఖండిస్తున్నామని, హిందువులు ఉగ్రవాదులు, తీవ్రవాదులు కాదన్నారు. సమ్మక్కకు వచ్చే భక్తులకు ఎలాంటి



ఆటంకాలు కలిగించకుండా దర్శనాలు కల్పించాలని, విస్తరణ పనుల్లో దర్గాను తొలగిస్తారా లేదా అని ప్రశ్నించారు. దేవాలయం లోపల జరిగే విస్తరణ పనుల వివరాలను భక్తులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా తెలియజేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. అభివృద్ధికి బిజెపి పార్టీ వ్యతిరేకం కాదని, ఆలయం మూసివేస్తే ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ అనేక కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ముందుగా ఆలయంలోని దర్గాను తొలగించిన తర్వాతే దేవత మూర్తుల విగ్రహాలను ముట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### జ్యోతి బాపూలే బాలికల పాఠశాలలో
### విద్యా ,హక్కులు, బాల్య వివాహాలపై అవగాహన

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని, విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..బుధవారం వేములవాడ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల గురించి, మరియు విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమనీకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన తో కలిసి పాల్గొన్నారు..ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడపిల్లలను కచ్చితంగా చదివిపించాలన్నారు.ఎవరిని కూడా పనులకు పంపించకూడదు అని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలూ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని



తెలిపారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు ,కళాశాలలు , రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. చదువుకునే పేద పిల్లల కోసం ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచిందని,పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్న లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు.నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని,ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు. 200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ కనికరపు రాకేష్, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, ఏసిడిపిఓ సుచరిత కేజీబీవీ కోఆర్డినేటర్ పద్మజ, సూపర్వైజర్ శంకరమ్మ, ఎల్సిపిఓ అంజయ్య మరియు కేజీబీవీ ప్రిన్సిపల్ పాఠశాల సిబ్బంది మరియు ఐసిపిఎస్ చైల్డ్ లైన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంచి నిర్ణయం

### బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి అక్టోబర్ 12 ప్రభాతవార్త

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మోకిలే విజేందర్ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంత్రి బండి సంజయ్ అందజేసిన సైకిళ్ల ను మంగళవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సైకిళ్ల ను అందజేయాలని ముందుకు రావడం మంచి కార్యక్రమం అన్నారు, కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20,000 వేల సైకిళ్ల ను పంపిణీ చేయడం జరిగిందన్నారు.



అలాగే పదవ తరగతి విద్యార్థులకు కూడా బండి సంజయ్ పరీక్ష ఫీజులు చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతరాణి బిజెపి నాయకులు హన్మయ్య చారి, లింగారావు, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత ఊరిలో కాదు.. ఉద్యోగంలో ఉండాలి

**ప్రభాతవార్త కొనరావుపేట** యువత ఊరిలో కాదు ఉద్యోగంలో ఉండాలని సామాజికవేత్త సింగం ప్రసాద్ అన్నారు బుధవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ని విద్యార్థినీ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, విద్యతో పాటు క్రీడలు, రాజకీయాలు, మరియు ఇతర రంగాల్లో మీకు నైపుణ్యం ఉన్న చోట మీ లక్ష్యాలను చేరుకోండి. తల్లిదండ్రులకు, మీ ఊరికి, సమాజానికి మంచి పేరు తీసుకురావడం ద్వారా మీ భవిష్యత్తును నిర్మించండి" అని ప్రేరణాత్మకంగా సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఉద్యోగులను ఆయన సన్మానించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యా పకులుయూత్ సభ్యులు మెరుగు లక్ష్మణ్ గౌడ్ , ఈర్ల పార్థసారథి , రవీందర్ రెడ్డి , యాద ప్రశాంత్, సింగం దనుష్ , బాస ప్రణయ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాలొన్నారు.



## ఇంటి అద్దె కట్టలేక రోడ్డున పడ్డ పేద కుటుంబం

వేములవాడ టౌన్, ప్రభాతవా



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో అద్దె కట్టలేక ఓ కుటుంబం రోడ్డున పడింది. హనుమాజీపేట గ్రామానికి చెందిన రామిని వరలక్ష్మి ్మ ఆమె కూతురు మానస గత కొన్ని సంవత్సరాలుగా వేములవాడ లో ఓ అద్దె ఇంటిలో కిరాయి ఉంటున్నారు. పట్టణంలో ఓ బట్టల దు కాణంలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు ఈ మధ్యకాలంలో పని కోల్పోవడంతో గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ అద్దె కట్టలేక మంగళవారం సాయంత్రం ఇల్లు కాలి చేసి మండల పరిషత్ కార్యాలయం ముందు కట్టుబట్టలతో వచ్చి ఉంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ప్రభుత్వం ఆదుకోవాలని కనీసం ఉండడానికి ఇల్లు తినడానికి తిండి కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## దుర్వాసనతో విద్యార్థుల తిప్పలు

### - జూనియర్ కళాశాల మరుగుదొడ్ల దుస్థితి

ప్రభాతవార్త –కొనరావుపేట



కొనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు కంపు కొడుతు న్నాయి. శుభ్రత లేకపో వడంతో దుర్వాసన అసహ నంగా మారింది. విద్యార్థులు ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తుండగా, కొందరు బయట కు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. పరిశుభ్రత లేకపోవడం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మరుగుదొడ్లను శుభ్ర పరిచి, మరమ్మతులు చేపట్టాలని వారు కళాశాల ప్రిన్సిపల్ మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## అంగన్వాడి కేంద్ర్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందించాలి

### చైల్డ్ వెల్ఫేర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చందన

చందుర్తి,నవంబర్12: ప్రభాత వార్త

అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచి పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని చైల్డ్ వెల్ఫేర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మర్రిపల్లి చందన అన్నారు.బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ, సనుగుల గంగిరెడ్డుల కాలనీ అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ పిల్లలకు చదువు ప్రాముఖ్యతను వివరిస్తూ, వారికి తోడ్పాటును అందించాలని సూచించింది. అనంతరం గంగిరెడ్డుల కాలనీలోని ప్రజలకు బాల బాలికలను పాఠశాలలో చేర్పించి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు, అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి రుచి చూసి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ సుచరిత, సూపర్వైజర్ శంకరమ్మ, జిల్లా అధికారులు కవిత, అంజి, అంగన్వాడి ఉపాధ్యాయులు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మంథని వార్త

# తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

## పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా కవి అందెశ్రీకి ఘన నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజా కవిగా కీర్తి అందుకున్న అందె శ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటు. బుధవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు అందె శ్రీ కి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో అందె శ్రీ కీలక పాత్ర పోషించడన్నారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జయ జయ హే తెలంగాణ గేయ రూపంలో రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. నివాళులు అర్పిస్తూ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి అరెల్లి మల్లేష్, కాల్వ రమేష్, లైశెట్టి రాజు, రాజమల్లు, తిర్రి సుధాకర్ గౌడ్, వంశీ కృష్ణ, నాగపూరి తిరుపతి, తోట సతీష్, అనకట్ల ప్రసా ద్, మాచర్ల వంశీ, అడ్డగుంట రాజేందర్, మారుపాక అంజి, మేకల సంతోష్, నాగిశెట్టి శ్రీనివాస్, కత్తర్ల తిరుపతి, ఉమేష్, సాబీర్ పాషా, ఆర్. తిరుపతి, జీ.సాయి వంశీ, షెకిల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని ప్రభాతవార్త:



గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని పట్టణం లోని గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హాస్టల్ లో అందించే భోజనం నాణ్యత పెంచాలని , విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొల గించాలని కలెక్టర్ ఆదేశించారు. 10వ తరగతి పరీక్ష లలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ముఖ్యమైన పాఠ్యాంశాలను రివిజన్ చేయించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖని ప్రధాన చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన 9 మంది భారతీయులకు నివాళులర్పిస్తూ ఖని కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రధాన చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఉగ్రవాదులను ఉరి తీయాలని నాయకులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ నేతలు మెంటం ఉదయ్ రాజ్, పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ మాట్లాడుతూ, దేశ భద్రతపై నిరక్ష్యం చూపిన కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్న సమయంలో ఇంతటి దుర్ఘటన జరగడం విచారకరమని అన్నారు. దేశంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలాంటి దాడులు జరుగుతుండటం వెనుక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు. 2019లో పుల్వామా ఘటన, 2024లో పహల్గాం ఉగ్రదాడులు ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. రా, ఎన్ ఐ ఎ సంస్థలు ముందస్తు హెచ్చరికలు ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని పేర్కొంటూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు కాల్వ లింగ స్వామి, నాయిని ఓదెలు, తిప్పారపు శ్రీనివాస్, ధీటి బాలరాజు, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు ముస్తఫా, దొంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అజిత్ 155పై డీలర్లకు క్షేత్ర ప్రదర్శన

మంథని రూరల్ ప్రభాతవార్త :




మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో చెరుకుతోట రమేష్ అనే రైతు సాగుచేసిన అజిత్ 155 అనే రకంపై బుధవారం డీలర్లకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. కంపెనీ ఆర్ఎం టి.సురేష్ పాల్గొని మాట్లాడుతూ అజిత్ 155 రకం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకొని 100120 కాయలతో ఏపుగా పెరిగి రసం పీల్చే పురుగులను తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు పవన్ సాయి ఫెర్టిలైజర్ బాబు, రాము, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వినయ్ అన్ని గ్రామాల డీలర్లు కంపెనీ ప్రతినిధి సంతోష్ రాము పాల్గొనడం జరిగింది.

## మత్స్య కార్మికులకు నూతన సభ్యత్వాలు ఐడి కార్డులు అందజేత

మంథని ప్రభాతవార్త:



మంథని మత్స్య పారిశ్రామిక సహకార ఆధ్వర్యంలో 32 మందికి నూతన మత్స్య కార్మికులకు సభ్యత్వాలు వాటి గుర్తింపు కార్డు లను అధ్యక్షుడు పోతరవేన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య అందించారు. మంథని పట్టణంలోని బోయిని పేట లక్ష్మీదేవర దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభ్యులకు సభ్యత్వంతోపాటు ఐడి కార్డులను అందించారు. అనంతరం నూతన సభ్యత్వాల గురించి రెండు సంవత్సరాల నుండి పెద్దపల్లి జిల్లాలో మొదటి సారి సభ్యత్వాలు అందేలా కృషి చేసిన క్రాంతి కుమార్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పోతరవేని క్రాంతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి నరేష్ నాయుడు, మంథని మాజీ అధ్యకులు పోతరవేని లక్ష్మిరాజం మంథని డైరెక్టర్లు కుంట బద్రి సిలివేరి భూమన్న బయ్యా రాజేష్ తో పాటు మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కళను నెర వేర్చేందుకే ఇందిరమ్మ గృహాలు

చందుర్తి, నవంబర్ 12: ప్రభాతవార్త



సొంత ఇంటి కళలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్దిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత రెడ్డి అన్నారు. బుధవారం చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైన్ కలెక్టర్ నిఖిత రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు త్వరితగతిన నిర్మించుకోవాలని సూచించారు. ఇండ్లు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళా సంఘాల సభ్యులకు డీఆర్డీఓ, ఐకెపి గ్రూపుల్లో సభ్యులు ఉంటే ఆర్థిక సహాయం రుణం అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధ, గృహ నిర్మాణశాఖ డిఈ ఖాజా ముజఫర్ ఏఈ రాజా మోహన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ శోభ-రవీందర్ రెడ్డి

మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించాడు. వారి కుటుంబాన్ని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాలతో కన్నెపల్లి మాజీ సర్పంచ్ ముల్కల్ల శోభ- రవీందర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు దశదిన కార్యక్రమానికి గాను 25 కేజీల రైస్ బ్యాగు, నిత్యవసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, ముల్కల్ల బాపురెడ్డి, మల్లారపు లక్ష్మయ్య, యూత్ నాయకులు ముల్కల్ల మనోజ్ రెడ్డి, గుండం శంకర్, జేక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓడ్నాల చిన్న మల్లయ్యకు నివాళులర్పించిన మంత్రి

మంథని ప్రభాతవార్త:



మంథని మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ తండ్రి చిన్న మల్లయ్య ఇటీవల మరణించగా బుధవారం ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పద్మ శాలి వీధిలోని చిన్న మల్లయ్య నివాసంలో ఆయన చిత్రపటానికి మంత్రి శ్రీధర్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్న మల్ల య్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ధర్మపురి వార్త

## శ్రీనివాసంజనేయ భవాని శంకర దేవాలయంవారిప్రతిష్టా మహోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రం కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాసంజనేయ భవాని శంకర దేవాలయం లో త్రాయాహనిక ఏక కుండాత్మక దేవాలయ సంప్రోక్షణ, మరియు నూతన ఉత్సవ మూర్తుల ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ఉత్సవ మూర్తులను స్థానికవైశ్య భవన్ నుండి మేళ తాళాలతో, మాతల కోలాటాలు, ఆట పాటల మధ్య ఆలయం చేరుకొని, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, అంకురారోపణం. మత్సంగ్రహచనం, పంచగవ్య ప్రాసన, రక్షాబంధనం, దీక్ష స్వీకారం, ఉదక శాంతి, తీర్థ ప్రసాదం వితరణ జరిగింది. అర్చక బృందం, వేద మంత్రాల మధ్య ఆలయం మారు మ్రాగిందని, ఆలయ ఈఓ, ఆలయ కార్య వర్గం, ధర్మ కర్తలు, భక్తులు, మాతలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## విదేశీ ఉద్యోగా లకై మధ్య దళారీలను నమ్మవద్దు

అదనపు కలెక్టర్ రాజా గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విదేశీ ఉద్యోగాల కై మధ్య దళారులు నమ్మి మోసపోవద్దని జిల్లా అదనప కలెక్టర్ రాజా గౌడ్ పేర్కొన్నారుఇజ్రాయెల్ లో గల నిర్మాణరంగం లో జిప్సం వర్కర్స్, సిరామిక్ టైలింగ్, ప్లాస్టరింగ్ మరియు బ్లాక్ బిల్డర్స్ ఉద్యోగాల కోసం జగిత్యాల నుండి టామ్ కామ్ లో నమోదు చేసుకున్న 600 మంది అభ్యర్థులకు ప్రాథమిక ఆంగ్లం కమ్యూనికేషన్ నైపుణ్యంకు సంబందించిన శిక్షణ తరగతులను 2025 నవంబర్ 12 న టామ్ కామ్ నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ హాజరై శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం అభ్యర్థులు ప్రభుత్వం ద్వారా అందించబడుతున్న శిక్షణ తరగతులను సమర్ధ వంతంగా వినియోగించుకోవాలని, విదేశీ ఉద్యోగాల కోసం మధ్యదళారులను నమ్మి మోసపోవద్దని సూచించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ,మాట్లాడుతూ టామ్ కామ్ సురక్షిత, సులభతర విదేశీ ఉద్యోగాలను అందించడంలో ముందు వరసలో ఉందని, ఇది పూర్తిగా ప్రభుత్వ అధ్వర్యంలో నడుస్తున్న సంస్థ కాబట్టి అబ్యర్థులు మధ్య దళారులను నమ్మవద్దని టామ్ కామ్ లో నమోదు అయిన అభ్యర్థులకు ఏ దేశం లో ఖాళీలు ఉన్న వారి అర్హత లను బట్టి టామ్ కామ్ వారే నేరుగా కాల్స్ చేసి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులకు దరఖాస్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు 5 సంవత్సరాల కాలపరిమితి లేబర్ కార్డు కొరకు మీ సేవ ద్వారా 110 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వాస్తవమైన నిర్మాణ కార్మికులు మాత్రమే భవన నిర్మాణ సంక్షేమ మండలి అందించు పథకాల క్రింద 38 రూపాయలు చెల్లించి మీ సేవ లో దరఖాస్తు చేసుకొని మధ్యవర్తులు దళారులను సంప్రదించకుండా నేరుగా సహాయ కార్మిక అధికారులు జగిత్యాల మెట్పల్లి కార్యాలయములో దరఖాస్తు సమర్పించాలని మీసేవ కార్యాలయములో దరఖాస్తుకు అధిక డబ్బులు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా సహాయ కార్మిక కమీషనర్ కార్యాలయము, కలెక్టరేట్ జగిత్యాల నందు కార్యాలయ పనివేళలలో లేదా 9492555250 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## ఆత్మీయ సమ్మేళనానికి రావలసిందిగా ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఆత్మీయ సమ్మేళనకు కలం స్నేహ వ్యవస్థాపకుడు శ్రీమాన్ గోపాల ఆచార్య ఆధ్వర్యంలో ఈనెల 16న ఆదివారం జగిత్యాల జిల్లా ఆత్మీయ సమ్మేళనకు అతిథిగా రావాల్సిందిగా నమోదు నాగార్జున చారి ఎమ్మార్వో రాయికల్ ని అలాగే బింగి చిరంజీవి ఎంపీడీవో రాయికల్ ని వాళ్ళ ఆఫీసులకు వెళ్లి ఆహ్వానించడం జరిగింది. ఆహ్వానించిన వారిలో జగిత్యాల జిల్లా కమిటీ ఎం రాధా గౌరవ అధ్యక్షురాలు,జి రవన అధ్యక్షులు సింగం పద్మ ఉపాధ్యక్షులు,కొండూరి శ్రీలత ప్రధాన కార్యదర్శి ఉన్నారు



## జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జగిత్యాల లోని స్వామి వివేకానంద గ్రౌండ్ లోని ఇండోర్ స్టేడియంలో బాలురకు బాలికలకు పోటీలు బుధవామీ నిర్వహించారు ఇందులో గెలుపొందిన వారు ఉమ్మడి జిల్లా స్థాయిలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాలు గంగాధర్, కొమురయ్య, జమునారాణి, విజయ, కిషోర్, రాము, అరుణ్, రాజచందర్ పలువురు లు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఈనెల 14 వరకు జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో బుధవారం 12 తెల్ల జాతిపశువులకు120 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర బొల్లం ప్రకాష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో పశుగణాంక అధికారి ఎలిగేటి రవీందర్ పశు వైద్య సహాయకుడు రాజేందర్ సిబ్బంది అనిల్ పోశయ్య మణిచంద్ శ్రీధర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున 87 తెల్ల జాతి పశువులకు 444గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జ్యోతి విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ అనిత రాజు గంగయ్య వెంకటమ్మ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా స్టాపర్లు ఏర్పాటు చేసిన పోలీసులు

పెగడపల్లి, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాలు జరగకుండా పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాదకరమైన మూలమలుపుల్లో స్టాపర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం,నక్కల పేట గ్రామంలో బుధవారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో, కరీంనగర్ కు చెందిన సన్ రైజ్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఇట్టి వైద్య శిబిరానికి నక్కల పేట గ్రామం తో పాటు చుట్టు పక్కన గ్రామస్తులు రావడంతో వైద్యులు వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ఆరోగ్యం పట్ల పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు స్రుజన్ రెడ్డి, తిరుపతి, బి ఆర్ ఎస్ నాయకులు శేఖర్, మహిపాల్ రెడ్డి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి వివేక్

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రేణిగుంట ప్రసాద్, మమతల కూతురు ఐశ్వర్య వివాహం హరి హరనాథ్తో కొద్ది రోజుల క్రితం జరగగా, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ బుధవారం నూతన జంటను ఆశీర్వదించారు. వివాహం సమయంలో మంత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల ఇంచార్జి గా వ్యవహరిస్తుండడంతో, వివాహానికి హాజరు.కాలేదు. దాంతో ఆయన ధర్మపురి లోని ప్రసాద్ గృహంలో నూతన జంట ను ఆశీర్వదించారు.

# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు

ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు

మంథని రూరల్ ప్రభాతవార్త:



నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.బుధవారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని డ్రీమ్ స్టార్ట్ కార్యాలయంలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన మైండ్ సెట్ మేకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి,ఇంగ్లీష్ టు తెలుగు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథనిలోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫీడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం



సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథనిలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి ప్రభుత్వం పూర్తిగా తోడ్పాటు అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 20 పాఠశాలల్లో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కార్యక్రమాలలో ఆసక్తిగా పాల్గొంటున్న విద్యార్థులకు హైదరాబాద్ లోని టీ వర్క్ సందర్శనకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. అనంతరం మంథని పట్టణంలోని పోచమ్మ వాడలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. రైతులకు తూకంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని, 48 గంటలలో బ్యాంకు ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. అంతకంటే ముందుమంథని జూనియర్ కళాశాల ఆవరణలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సీఈఓ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బూడిద మాదే.. బూక్తి మాదే..

స్థానిక ఎమ్మెల్యేపై మహిళల ధ్వజం...

రామగుండం పారిశ్రామిక వాడలో భగ్గుమన్న అగ్గి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పేరుకు పారిశ్రామిక ప్రాంతం. కానీ, అభివృద్ధి ఫలాలు పంపిణీలో అధికార పార్టీ నేతల పక్షపాత ధోరణి స్థానిక ప్రజల బతుకులను బుగ్గిపాలు చేస్తోంది. ఎన్టీపీసీ ప్రాజెక్టుల విస్తరణ, బొగ్గు బూడిద తరలింపు కాంట్రాక్టుల విషయంలో రామగుండం ఎమ్మెల్యే అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరిపై గ్రామాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, భగ్గుమంటున్నారు. "మా పొలాలే పోయాయి, మా ఇళ్లే ఖాళీ అయ్యాయి. బూడిద కష్టాన్ని కూడా మాకు దక్కనివ్వరా? బూడిద మాదే.. బుక్తి (కాంట్రాక్ట్) మాదే.." అంటూ స్థానిక మహిళలు నినదిస్తున్న తీరు అధికార పార్టీ నేతలకు చెంపపెట్టులా మారింది.

### వివాదానికి దారితీసిన అంశాలు..

ఎన్టీపీసీ నుంచి వెలువడే లక్షలాది టన్నుల బొగ్గు బూడిద (యాష్) తరలింపు కాంట్రాక్టును స్థానిక నిరుద్యోగులు, నిర్వాసితులకు కేటాయించడంపై గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. దీనిపై ఎమ్మెల్యే జోక్యం చేసుకున్నప్పటికీ, ఆయన కేవలం తన వర్గానికి చెందిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నిర్వాసితుల గోడు: ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి కల్పించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. కనీసం బూడిద తరలింపు ద్వారా దక్కే చిన్న కాంట్రాక్టులను కూడా స్థానికేతరులకు, తమ అనుయాయులకు అప్పగిస్తున్నారని బాధిత కుటుంబాలు వాపోతున్నాయి.

### ఎమ్మెల్యేపై ఆరోపణలు:



బూడిద కాంట్రాక్టుల పంపిణీ విషయంలో ఎమ్మెల్యే పూర్తిస్థాయిలో పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నారని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే పనిచేస్తున్నారని గ్రామ మహిళలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తమ కష్టాలను ఆయన ఏమాత్రం పట్టించుకోవడం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు.

### భగ్గుమన్న నిరసన

రోడ్డుపైకి మహిళలు....నిన్నటి రోజున, ఎమ్మెల్యే అనుచరులు కాంట్రాక్టు పనుల్లోకి వాహనాలను తరలించడానికి ప్రయత్నించగా, మహిళలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి వచ్చి అడ్డుకున్నారు. నిరసనకారులను నిలువరించడానికి పోలీసులు ప్రయత్నించినా, మహిళలు వెనక్కి తగ్గలేదు. "మా బతుకులు బాగుపడేదాకా కదిలేది లేదు" అంటూ వారు తేగేసి చెప్పారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ...ఈ నిరసన కార్యక్రమంలోగొల్లపు జయ శ్రీపులక్ష్మ మ్మమ్మసిద్ది కవనగంటి వనసందవన రజి కొంరబ్బండిపెల్లి నరేష్ గౌడ్కనుకుట్ల గోప్ కృష్ణనగంటి సాగర్బురుల సదిఎనగంటి రమేష్ఎనగంటి వెంకటేష్ఎనగంటి రాజత్యాటపెల్లి రాజేశంనల్ల శ్రీకాంత్తోటపెల్లి పుద్వారాజ్తో పాటు తదితరులు పాల్గొన్నారు. ...

## నాణ్యమైన ధాన్యంను కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

◆కొనుగోలు చేసిన ధాన్యం అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలకి రాగానే నాణ్యత ప్రమాణాలు త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం కలెక్టర్ కోయ మండలంలోని చిన్న బొంకూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేత

మొక్కులన్నీ భీమన్న ఆలయంలోనే

వేములవాడ ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దర్శనాలను నేటి నుండి నిలిపివేశారు. రాజన్న మొక్కులు అన్నీ భీమన్నకే చెల్లించే విధంగా భీమేశ్వర ఆలయంలో అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్న నేపథ్యంలో భారీ యంత్రాలతో కూల్చివేత పనులు ఉన్నందున ఇబ్బందులు తలెత్తకుండా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయ ప్రధాన ద్వారం గేటును మూసివేశారు. ఆలయం చుట్టూ రేకులతో రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. గేటు వద్దే కొబ్బరికాయలు కొట్టి మొక్కుతున్నారు. ఆలయ ముందు భాగంలో ప్రచార రథాన్ని భక్తులకు అందుబాటులో ఉంచారు. ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి రాజన్న దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. రాజన్నకు నిత్య పూజలు యధావిధిగా కొనసాగుతాయి. అభిషేకాలు కోడెమొక్కులు కుంకుమార్చనలు సత్యనారాయణ వ్రతాలు కల్యాణాలను భీమేశ్వర ఆలయంలోనే భక్తులు చేసుకోవాలని అధికారులు తెలిపారు. మేడారం జాతరకు రెండు మూడు వారాల ముందు మళ్లీ భక్తులకు దర్శనాలను కల్పించే అవకాశం ఉంది. భక్తులు సహకరించాలని ఆలయ అధికారులు కోరారు. ఆలయముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యోగా క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసనా క్రీడా పోటీలలో ఓవరాల్ చాంపియన్షిప్ సాధించిన కరీంనగర్ జిల్లా క్రీడాకారులని కలెక్టర్ పమేల సత్పతి బుధవారం తన ఛాంబర్ లో అభినందించారు. ఈనెల 9న రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపి అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ కనబరిచి 83 పాయింట్ల తో ఓవరల్ ఛాంపియన్షిప్ సాధించారు. ఈ పోటీలో ఐదుగురు స్వర్ణ పథకాలు, నలుగురు రజత పథకాలు,నలుగురు కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి యోగాలో జిల్లా కీర్తిని దశాబ్దాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించడం విశేషం అన్నారు. ఇతర క్రీడలతో పోలిస్తే యోగ భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అని ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలన్నారు. జాతీయ స్థాయిలో సైతం జిల్లా క్రీడాకారులు పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. రెండు దశాబ్దాలుగా జిల్లా యోగా అసోసియేషన్ క్రీడాకారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధమైన శిక్షణతోనే రాష్ట్రస్థాయిలో 16 సార్లు వరుస విజేతలుగా నిలుస్తు జాతీయ స్థాయిలో పథకాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి గంటి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, కోశాధికారి స్వరూప చారి, కోచులు కిష్టయ్య,పిపిపి మల్లేశ్వరి, ఆనంద్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

